RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 3 డిసెంబర్ 2025 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:154

# కొత్తగూడెం జిల్లా లో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ

## భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్తాం త్వరితగతిన యూనివర్సిటీని అందుబాటులోకి తీసుకువస్తాం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 2 (ప్రజాబలం)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెట్టిన యూనివర్సిటీని ఆయన స్థాయిలోనే ప్రపంచ స్థాయికి తీసుకువెళ్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈరోజు భూమి పూజ చేసుకున్న దేశంలోనే అత్యున్నత యూనివర్సిటీని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా బిల్డింగులు, సకల సౌకర్యాలు పూర్తి చేస్తాం అందుబాటులోకి తీసుకువస్తాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈరోజు కొత్తగూడెంలో భూమి పూజ చేసుకున్న హెల్త్ సైన్స్ యూనివర్సిటీ కార్యక్రమం రాష్ట్రంలోనే కాదు దేశంలోనే ఓ పెద్ద కార్యక్రమం అని





అన్నారు. పూర్తిస్థాయి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఈ దేశంలో ఇప్పటివరకు ఎక్కడా లేదని అన్నారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ద్వారా భూమి, భూమి లోపల ఉన్న పొరలు, భూమి లోపల ఉన్న ఖనిజాలు, భూమి చుట్టూ ఉన్న అనేక అంశాల పైన పరిశోధనలు చేయడమే కాకుండా తద్వారా ఈ దేశానికి, ప్రపంచానికి విజ్ఞానాన్ని అందించే అద్భుత కార్యక్రమానికి అత్యున్నత యూనివర్సిటీకి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈరోజు భూమి పూజ చేసి పనులు మొదలుపెట్టామని తెలిపారు యూనివర్సిటీ దేశానికి తలమానికం, అత్యున్నత యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా ఈ దేశానికి తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు

# పార్లమెంట్ ను కుదిపేసిన సంచార్ సాధీ...

న్యూఢిల్లీ, డిసెంబర్ 2, (న్యూస్ పల్స్ భారత్‌లో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్లలో 'సంచార్ సాథీ' యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలని కేంద్రం వెలువరించిన ఉత్తర్వులపై దుమారం రేగుతోంది. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ఈ ఉత్తర్వులపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. తప్పనసరిగా ఫోన్‌లో ఉండాలనే ఆదేశాలు రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత గోప్యత హక్కును ఉల్లంఘించడమేనని ఆరోపిస్తూ, వినియోగదారుల కదలికలపై నిఘా పెడుతుందని విమర్శించాయి. అయితే, అవసరం లేదనుకుంటే యాప్‌ను తొలగించుకోవచ్చని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టం చేశారు.' సంచార్ సాథీ ' అంశం పార్లమెంట్‌ను కుదిపేస్తోంది. భారత్‌లో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలంటూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంపై విపక్షాలు మండిపడుతున్నాయి. ఇది రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత గోప్యత హక్కును ఉల్లంఘించడమేని ఆరోపిస్తున్నాయి. దీనిపై పార్లమెంట్‌లో మంగళవారం తీవ్ర చర్చ జరిగింది. ప్రతిపక్ష ఇండియా కూటమి పార్టీలు సభా కార్యక్రమాలను అడ్డుకోవడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకుంది. ఈ అంశంపై వాయిదా తీర్మానం పెట్టిన కాంగ్రెస్.. సంచార్ సాథీపై విస్తృత చర్చ జరపాలని డిమాండ్ చేసింది.ఫోన్ యూజర్ల కదలికలు, సందేశాలు, కాల్స్‌పై నిఘా పెడుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇదొక డిస్టోపియన్ టూల్ అని దుయ్యబట్టారు. ప్రతి భారతీయుడిపైనా నిఘా పెట్టడమే కాకుండా వారి ఆర్థిక హక్కులపై దాడిగా వేణుగోపాల్ అభివర్ణించారు. దీని అమలు రాజ్యాంగ విరుద్ధమని ఆయన విమర్శించారు. ఈ అంశంపై రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ రేణుక చౌదరి వాయిదా తీర్మానం ఇచ్చారు. ఇది దారుణమైన పరిణామని, భవిష్యత్తుల్లో నియంతతృత్వానికి దారితీస్తుందని శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది ధ్వజమెత్తారు. ప్రజల గోప్యతను హరిస్తుందని దుయ్యబట్టారు. అలాగే, టీఎంసీ ఎంపీ సాగరిక ఘోష్ కూడా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.ఈ నేపథ్యంలో కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టతనిచ్చారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అవసరం లేదనుకుంటే యూజర్లు సంచార్ సాథీ యాప్‌ను తొలగించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. 'దాన్ని యాక్టివేట్ చేయకండి (సంచార్ సాథీ). యాప్‌ను మీ ఫోన్‌లో ఉంచడం.. తొలగించడం అంతా మీ ఇష్టం. ఉదాహరణకు మీరు ఫోన్ కొన్నప్పుడు, చాలా యాప్‌లు ముందే ఇన్‌స్టాల్ అయి ఉంటాయి.. గూగుల్ మ్యాప్స్ కూడా వస్తుంది.. గూగుల్ మ్యాప్స్‌ను వాడకూడదు అనుకుంటే దాన్ని తొలగించుకోవచ్చు' అని అన్నారు.ఆండ్రాయిడ్ ఫోన్ల నుంచి గూగుల్ మ్యాప్‌లను డిలీట్ చేయడం సాధ్యం కాదు. కానీ, దాన్ని డిసేబుల్ చేయవచ్చు. ఐఫోన్లలో మాత్రం గూగుల్ మ్యాప్స్‌ను పూర్తిగా డిలీట్ చేయొచ్చు. మంత్రి మాత్రం సంచార్ సాథీకి సంబంధించిన అపోహలను తొలగించడానికి తాను ప్రయత్నిస్తున్నానని చెప్పారు. "ఇది వినియోగదారుల భద్రతకు సంబంధించిన అంశం. ఇందులో ఏది తప్పనిసరి కాదు. ఇష్టం లేకుంటే మీరు రిజిస్టర్ చేసుకోవద్దు.. అది అలా డార్మెంట్‌గా ఉంటుంది. మీకు డిలీట్ చేయాలనిపిస్తే, డిలీట్ చేయండి. కానీ దేశంలోని ప్రతి వ్యక్తికి మోసాల నుంచి తమను రక్షించడానికి ఒక యాప్ ఉందని తెలియదు. అందుకే ఈ సమాచారాన్ని విస్తృతంగా తెలియజేయడం మా బాధ్యత' అని ఆయన కేంద్రం మార్గదర్శకాలపై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.

# ఓటర్ల జాబితా సమగ్ర సవరణపై రగడ.. రేపటికి ఉబయ సభలు వాయిదా



న్యూ డిల్లీ డిసెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )టీఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ కు వ్యతిరేకంగా పార్లమెంట్ ఉభయసభల్లో విపక్షాలు ఆందోళనకు దిగాయి. ఓట్ చోరీ, గద్ది చోరీ అంటూ ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నినాదాలు చేశారు. ఫలితంగా తీవ్ర గందరగోళం నెలకొన్నది. దాంతో ముందుగా లోక్‌సభ, ఇప్పుడు రాజ్యసభ రేపటికి వాయిదాపడ్డాయి.లోక్‌సభలో గందరగోళంలో స్పీకర్ ముందుగా సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభ తిరిగి ప్రారంభమైనా సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో మధ్యాహ్నం 2 గంటల వరకు సభ వాయిదా పడింది. మధ్యాహ్నం రెండు గంటలకు సభ పునఃప్రారంభమైనా పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదు. గందరగోళం కొనసాగింది. దాంతో స్పీకర్ సభను రేపటికి వాయిదా వేశారు.రాజ్యసభలో కూడా ఓటర్ల జాబితా సమగ్ర సవరణపై చర్చ కోరుతూ విపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. అయినా ప్రభుత్వం ఒప్పుకోకపోవడంతో సభ నుంచి వాకౌట్ చేశారు. ఆ తర్వాత సభలో కొన్ని అంశాలపై విపక్షాలు లేకుండానే చర్చించారు. ఆపై పెద్దల సభను రేపటికి వాయిదా వేశారు.

# ఈ నెల 8 న లోక్‌సభలో

## 'సర్' పై చర్చ.. ప్రకటించిన కేంద్రం



న్యూ డిల్లీ డిసెంబర్ 2 ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ 'సర్' పై లోక్‌సభ లో చర్చించేందుకు అధికార పక్షం అంగీకరించింది. ఈ విషయాన్ని పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజుజు మీడియాకు వెల్లడించారు. డిసెంబర్ 8న వందేమాతరం గీతంపై, డిసెంబర్ 9న ఎన్నికల సంస్కరణల పై లోక్‌సభలో చర్చ జరుగుతుందని ఆయన తెలిపారు.ఎన్నికల సంస్కరణలపై చర్చలో భాగంగానే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 'సర్' పై కూడా చర్చించనున్నారు. కాగా పార్లమెంటు శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజే 'సర్'పై చర్చించాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ ఆందోళనల మధ్య సభ మంగళవారానికి వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ ఇదే అంశంపై చర్చకు విపక్షం పట్టుబట్టి చివరకు వాకౌట్ చేసింది. చర్చకు తాము విముఖం కాదని, అయితే కాలపరిమితిని నిర్దేశించాలనుకోవడం తగదని అధికారపక్షం పేర్కొంది.ఇవాళ రెండోరోజు సమావేశాల్లోనూ అదే పరిస్థితి తలెత్తడంతో స్పీకర్ ఓం బిర్లా అఖిలపక్ష సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎట్టకేలకు అధికారపక్షం చర్చకు అంగీకరించింది. అయితే ప్రత్యేకంగా 'సర్'పై కాకుండా ఎన్నికల సంస్కరణలు అనే విస్తృత అంశాన్ని సభ ముందు ఉంచనుంది.



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** స్వతంత్ర సమరయోధుడు క్రియాశీల రాజకీయ నాయకుడు, ప్రత్యేక తెలంగాణ వాది, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, కేంద్ర మాజీ మంత్రి వర్యులు, మాజీ గవర్నర్, మహోన్నత నాయకుడు శ్రీ మర్రి చెన్నారెడ్డి వర్ధంతి సందర్భంగా గాంధీ భవన్ లో ఆ మహనీయుని చిత్ర పటానికి సీఎం శ్రీ Anumula Revanth Reddy ఘన నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో అంబర్ పేట్ నియోజకవర్గ ఇన్ చార్జ్ డా. రోహిన్ రెడ్డి గారు తదితర సీనియర్ నాయకులు ఉన్నారు.



**,:నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలంప్రతినిధి:**

గాంధీభవన్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి నివాళులు అర్పించిన టీపిసిసిఅధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,మంత్రి అజారుద్దీన్ ,వైస్ ప్రెసిడెంట్లు కుమార్ రావు, జగదీష్, జనరల్ సెక్రటరీలు,కార్పొరేషన్ చైర్మన్లు,తదితరులు

ప్రజాబలం

3 డిసెంబర్ 2025 బుధవారం

# హమాస్ తరహాలో దాడికి ప్రయత్నం విచారణలో విస్తుపోయే నిజాలు

శ్రీనగర్, డిసెంబర్ 2, (న్యూస్ పల్స్) దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపై దర్యాప్తులో విస్మయానికి గురిచేసే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా, సహ- నిందితుడు ఫోన్‌లోని డ్రోన్ ఫోటోలు.. హమాస్ తరహా ఆయుధాల ఆధారాలను బయటపెట్టాయి. జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాకు చెందిన జాసిర్ బిలాల్ వనీ అలియాస్ డానిష్.. తన ఫోన్‌లోని హమాస్ తరహా ఆయుధ డ్రోన్ల వాడకానికి సంబంధించిన ఆధారాలను డిలీట్ చేయడానికి ప్రయత్నించాడు. కానీ, జాతీయ దర్యాప్తు సంస్థ (ఔఎం) డానిష్ ఫోన్ నుంచి డ్రోన్ ఫోటోలను స్వాధీనం చేసుకుంది. ఈ ఫోటోలు హమాస్ వాడే డ్రోన్ల తరహాలోనే ఉన్నాయని ఎన్ఐఏ గుర్తించింది. ఈ డ్రోన్ల ద్వారా పేలుళ్లకు పాల్పడేందుకు ఉగ్రవాదులు ప్రయత్నించినట్లు దర్యాప్తులో వెల్లడయ్యింది.డానిష్ ఫోన్ నుంచి తొలగించిన ఫోల్డర్‌లో డ్రోన్లు, రాకెట్ లాంచర్లకు సంబంధించిన అనేక ఫోటోలు, వీడియోలు ఉన్నాయని అధికారులు తెలిపారు. డ్రోన్లలో పేలుడు పదార్థాలను ఎలా అమర్చాలో తెలిపే వీడియోలు కూడా లభించాయి. వీటిని ఒక యాప్ ద్వారా తన సహచరులకు డానిష్ పంపినట్లు సమాచారం. ఈ యాప్‌లో కొన్ని విదేశీ నంబర్లు కూడా ఉన్నట్టు దర్యాప్తులో తేలింది. 25 కిలోమీటర్ల దూరం ప్రయాణించగల అధునాతన డ్రోన్ల తయారీకి ఉగ్రవాదులు ప్రయత్నించినట్లు గుర్తించింది. హమాస్ ఉపయోగించే గ్లైడింగ్ రాకెట్ల తరహా రాకెట్లను కూడా వీరు అధ్యయనం చేసినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఈ దాడి వెనుక పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ జైషే మొహమ్మద్ హస్తం ఉన్నట్టు గుర్తించిన సంగతి తెలిసిందే.ఇండొవింగ్స్ సీఈఓ పరాస్ జైన్ ప్రకారం.. ఈ రాకెట్లను ఉపరితలం నుంచి లేదా చేతితోనూ ప్రయోగించవచ్చు. ఇవి గైడెడ్ మిస్సైల్స్‌కు తక్కువ ఖర్చుతో కూడుకున్న ప్రత్యామ్నాయాలు. 20 సెకన్లకు ఒకటి చొప్పున నిమిషంలో మూడు రాకెట్లను ప్రయోగించవచ్చని ఆయన తెలిపారు. హమాస్ వీటిని పెద్ద సంఖ్యలో ఉపయోగిస్తుందని, ఎందుకంటే ఇవి విస్తృత ప్రాంతాన్ని ప్రభావితం చేసి, వేగంగా నష్టాన్ని కలిగిస్తాయని ఆయన చెప్పారు.జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా ఖాజీగండ్‌కు చెందిన డానిష్ అసలు పేరు జాసిర్ బిలాల్ వనీ. ఢిల్లీ పేలుడు వెనుక చురుకుగా వ్యవహరించి, ఉగ్రవాది డాక్టర్ ఉమర్ ఉన్ నబీతో కలిసి వ్యూహరచన చేసినట్లు ఎన్ఐఏ ప్రకటించింది. డ్రోన్ల మార్పిడిలో డానిష్ నిపుణుడు. ఉగ్రదాడులకు సాంకేతిక సహాయం అందించేలా డ్రోన్లను మార్పులు చేయడం, రాకెట్లను తయారు చేయడానికి ప్రయత్నించడం వంటివి చేశాడని ఎన్ఐఏ తెలిపింది. భారీ బ్యాటరీలతో శక్తివంతమైన డ్రోన్లను తయారు చేయడానికి ప్రయత్నించాడని, కెమెరాలతో పాటు ఎక్కువ బరువున్న బాంబులను వాటి ద్వారా తీసుకెళ్లొచ్చని సమాచారం. చిన్న, ఆయుధాలు అమర్చిన డ్రోన్లను తయారు చేయడంలో అతడికి అనుభవం ఉందని తెలిసింది. డానిష్‌ను నవంబర్ 17న శ్రీనగర్‌లో ఎన్ఐఏ బృందం అరెస్టు చేసింది.

# సర్.. బేజార్...

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న విధానాలపై తీవ్ర అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి. ఈమేరకు దాఖలైన పిటిషన్లపై రెండు రోజులపాటు సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ నిర్వహించి తదుపరి విచారణ డిసెంబర్ 2కు వాయిదా వేసింది. బీహార్ రాష్ట్రంలో ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత ఇప్పుడు 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సవరణ నిర్వహిస్తున్నారు. ఎన్నికల నిర్వహణ పేరుతో చట్టసభల విధులను ఎన్నికల కమిషన్ తనకు తాను చేపట్టినట్టుగా ఈ కసరత్తు సాగుతోందని, రాజ్యాంగ పరిమితులను దాటి నిర్హేతుకమైన నిబంధనలతో పౌరులపై తీవ్ర భారాన్ని ఎన్నికల కమిషన్ మోపుతోందన్న అభ్యంతరాలు తలెత్తుతున్నాయి. ఓటర్ల అర్హతను నిర్ణయించడానికి 11 పత్రాలు సమర్పించాలని ఎన్నికల కమిషన్ నిబంధన విధించింది. ఏ చట్ట ప్రకారం ఆ నిబంధన విధించారని పిటిషనర్లు నిలదీస్తున్నారు. అటువంటి చట్టాన్ని పార్లమెంట్, లేదా అసెంబ్లీలు మాత్రమే చేయాలని, వాటికి అతీతంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని విమర్శిస్తున్నారు. ఈ ప్రక్రియ ఫోటో ధ్రువీకరణ కోసం కాకుండా పౌరసత్వ తనిఖీ కోసం చేపట్టినట్టు కనిపిస్తోందని ఆక్షేపిస్తున్నారు. బూత్‌స్థాయి అధికారులుగా ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. వారి ద్వారానే పౌరసత్వాన్ని నిర్ధారించడం, ఆ తరువాత ఓటరుగా చేర్చాలో లేదో నిర్ణయించడం జరుగుతోంది.ఈ విధంగా పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు, లేదా రాజ్యాంగపరమైన విధి బూత్‌లెవెల్ ఆఫీసర్లుకు కట్టబెట్టడం తీవ్ర చర్చనీయాంశంగా సాగుతోంది. మరోవైపు గత ఓటర్ల జాబితాలతో ఇప్పటి నమోదు ఫారాలను పోల్చిచూస్తున్నారు. అప్పటి జాబితాల్లో ఓటరు ఏవైనా పొరపాట్లు చేస్తే ఆ కారణాలతో అతని సంతానానికి ఇప్పుడు ఓటు తిరస్కరించడం ఏమిటని పిటిషనర్లు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు పౌరసత్వానికి ఆధార్‌కార్డు మాత్రమే ప్రామాణికం కాదని సుప్రీం కోర్టు స్పష్టం చేయడం కూడా సమస్యగా మారింది. చొరబాటుదారులు కానీ, ఇక్కడ పనిచేస్తున్న విదేశీయులు కానీ రేషన్ కోసం ఆధార్ కార్డు సంపాదిస్తే వారు మన పౌరులేనని ధ్రువీకరించాలా అని సుప్రీం కోర్టు ప్రశ్నించడం సమంజమే.కానీ చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికంగా ఓటర్లు భావిస్తుంటారు. వారు తమ పౌరసత్వాన్ని నిరూపించుకునే మరే అధికారిక పత్రాలు వారి వద్ద ఉండవు. చాలామంది నిరక్షరాస్యులు కావడంతో ఈ నిబంధనలు వారికి తెలియడం లేదు. ఇవన్నీ క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాల తయారీకి ప్రతిబంధకాలవుతున్నాయి. ఓటరు నమోదు ఫారం 6 లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధారించుకునే అధికారం ఇసికి ఉందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. కానీ ఆ నిర్ధారణే సరిగ్గా జరగడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. బ్లాక్ లెవెల్ ఆఫీసర్లు (బిఎల్ఓ) అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లు నింపిన తరువాత ఆ వివరాలను 2002 2005 ఓటర్ల జాబితాలతో పోల్చిచూడడంలోనే చిక్కులు ఏర్పడుతున్నాయి. బీహార్ డేటా అక్కడి ఎన్నికల ఫలితాలను నాటకీయంగా మార్చలేకపోయినప్పటికీ ఓటర్ల లింగ నిష్పత్తిలో గణనీయమైన తగ్గుదల చూపింది. నిజమైన ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాల కోసం పెనుగులాడుతూనే ఉన్నారు. ఓటర్ల వివరాల నమోదుకు డాక్యుమెంటేషన్ ఈ 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో వచ్చే నెలలోగా పూర్తి చేయవలసి ఉంది. బిఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి పరిశీలించాలన్న నిబంధన కాగితాలపైనే కనిపిస్తోంది. ఓటర్లు స్థానికంగా నివాసం ఉంటున్నట్టు ఇప్పుడు నిరూపించుకోవలసి వస్తోంది. గతంలో ఓటు వేసినా, అప్పటి ఓటర్ల జాబితాలో తన పేరు ఉన్నా సరే ఇప్పుడు పాత రికార్డులతో పనిలేకుండా తాను స్థానికుడిననే చట్టబద్ధతగా నిర్ధారించుకోడానికి రుజువు చూపించక తప్పడం లేదు. ఎన్నికల కమిషన్ చేయవలసిన ఈ బాధ్యతలన్నీ పౌరులపైనే నెట్టేయడం విమర్శలకు దారి తీస్తోంది. ఈ పరిస్థితి వల్ల చివరకు ఓటరు ప్రధాన హక్కులను తొలగించడమే అవుతుంది. ముఖ్యంగా వివాహితులైన మహిళలకు, వలసదారులకు ఇది అగ్నిపరీక్షే. స్థానిక నివాసిని గుర్తించడంలో కఠినంగా నిబంధనలు అమలు చేయాల్సిందేనని కోర్టు కూడా స్పష్టం చేయడంతో గుర్తింపు సమస్య జటిలంగా మారింది. దీన్ని గమనించి నిజమైన ఓటర్లను రక్షించే బాధ్యత పార్టీల ప్రతినిధులపైన, అధికారిక వాలంటీర్లపైన ఉందని కోర్టు సూచించింది. సవరించిన జాబితాల్లో తప్పులు సవరించారా లేక అలాగే కొనసాగుతున్నాయా అన్నది కోర్టు వరకు రావడం లేదు. అలాగే ఎన్నికల కమిషన్ కూడా పట్టించుకోవడం లేదు. ఎన్నికల కమిషన్ సహనంతో ఇంటింటికీ వెళ్లి పరిశీలించే పకడ్బందీ విధానం అనుసరిస్తే కానీ పొరపాట్లు తొలగిపోవు. అలా చేస్తేనే సార్వత్రిక వయోజన ఓటు హక్కును కాపాడగలుగుతారు. అంతేకాకుండా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నకిలీ ఓటర్లను కూడా గుర్తించవచ్చు. ఈ విధంగా ఓటర్ల ప్రాథమిక హక్కును కాపాడడానికి బదులు ఓటర్ల జాబితాలను శుద్ధి చేయడమే ప్రధాన బాధ్యతగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోంది. 'సర్' ప్రక్రియ విస్తరిస్తున్న కొద్దీ విధానపరమైన పర్యవేక్షణకు మించి కోర్టు ఈ ప్రక్రియ రాజ్యాంగ బద్ధత పునాదులను పరిశీలించడం చాలా ముఖ్యం. అదే విధంగా గత కొన్నేళ్లుగా తాము ఓటర్ల జాబితాల్లోనే ఉన్నామని ఓటర్లే స్వయంగా నిరూపించుకోవాలన్న నిబంధన అనుసరించకుండా ఎన్నికల కమిషనే ఆ బాధ్యతను మళ్లీ తీసుకునేలా సుప్రీం కోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలి.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పని ఒత్తిడికి తట్టుకోలేక ఉత్తరాదిన పులువులు బూత్ లెవల్ ఆఫీసర్లు ఆత్మహత్య చేసుకుంటున్నారు. సర్వేష్ అనే బీఎల్వో వీడియో తీసుకుని ఆత్మహత్య చేసుకోవడం సంచలనంగా మారింది. రెండు పేజీల సూసైడ్ నోట్‌లో బతకాలని ఉందని కానీ పని ఒత్తిడి తట్టుకోలేకపోతున్నానని చెప్పుకొచ్చాడు. ఆయన ఆత్మహత్యకు ముందు రికార్డ్ చేసిన భావోద్వేగ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఏడుస్తూ తల్లి, సోదరిని మన్నించమని, నలుగురు కూతుళ్ల ఆరోగ్యం చూసుకోమని వేడుకున్నారు. సర్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత 30 మంది బీఎల్‌ఓలు ఆత్మహత్యలు చేసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. సర్వేష్ సింగ్, మురాదాబాద్ బహేడీ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సహాయక ఉపాధ్యాయుడు. అక్టోబర్ 7న మొదటిసారి బీఎల్ఓ బాధ్యతలు తీసుకున్నారు. సార్ ప్రక్రియలో ఓ బూత్‌లో 956 మంది ఓటర్ల వివరాలు సేకరించాల్సి ఉంది. 30 రోజుల్లో ఈ పని పూర్తి చేయాలని లక్ష్యం. బీఎల్‌ఓలు రోజుకు 14-15 గంటలు పని చేస్తున్నా పూర్తి కావడం లేదని అంటున్నారు. రెండు-మూడు గంటలు మాత్రమే పడుకుంటున్నాను. సార్ డెడ్‌లైన్‌కు చేరలేకపోతున్నాను. నలుగురు చిన్న కూతుళ్లు ఉన్నారు, వాటిలో ఇద్దరు అనారోగ్యంతో ఉన్నారు. మన్నించండి అని డిస్ట్రిక్ట్ బేసిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌ను ఉద్దేశించి రాసిన సూసైడ్ లెటర్‌లో పేర్కొన్నారు.

# వెస్ట్ మారేడుపల్లి ప్రభుత్వ బాలికల హైస్కూల్లో సామాజిక సేవా కార్యాక్రమం









వెస్ట్ మారేడుపల్లి, హైదరాబాద్ ఎక్స్లామైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సంయుక్త ఫెర్టిలిటీ సొల్యూషన్స్ సహకారంతో, 1 డిసెంబర్ 2025న వెస్ట్ మారేడుపల్లి ప్రభుత్వ బాలికల హైస్కూల్లో సామాజిక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏకపాలీ తల్లిదండ్రులు లేదా తల్లిదండ్రులు లేని బాలికల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా, పాఠశాల గుర్తించిన 100 మంది బాలికలకు అవసరమైన అంతర్గత దుస్తులను పంపిణీ చేశారు. పెరుగుతున్న యవతలో సౌకర్యం, గౌరవం మరియు నమ్మకాన్ని పెంపొందించడంలో కీలకమైన ఈ ప్రాథమిక అవసరాన్ని తీర్చడమే ఈ కార్యక్రమ లక్ష్యం.

కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ కృతజ్ఞతాభావం, సేవాభావం మరియు సమాజానికి తిరిగి ఇవ్వాలనే భావన గురించి ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. డాక్టర్ సంయుక్త రెడ్డి విద్యార్థులతో మాట్లాడి, లక్ష్యసాధన, పోషకాహారం, పరిశుభ్రత మరియు స్వీయ విశ్వాసం గురించి విలువైన సూచనలు ఇచ్చారు. ఇవే వారి భవిష్యత్తు లక్ష్యాలకు పునాది అవుతాయని ఆమె చెప్పారు.

ఈ కార్యక్రమం ముగింపులో, నిర్వాహకులు వంచిత బాలికల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలనే తమ కట్టుబాటును పునరుద్ఘాటించారు.

# భారత్ యాత్ర ఢిల్లీ సే ఢిల్లీ తక్" పోస్టర్ ఆవిష్కరణ



హైదరాబాద్ డిసెంబర్ 2 (ప్రజాబలం ప్రతినిధి )భారత్ యాత్ర ఢిల్లీ సే ఢిల్లీ తక్"పోస్టర్ ఆవిష్కరణ హైదరాబాద్డిసెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్)బీభారత వినియోగదారుల సమాఖ్య వినియోగదారుల అవగాహన భారత్ యాత్ర 2025ఢిల్లీ సే ఢిల్లీ తక్ ప్రత్యేక ఉన్నత స్థాయి సమావేశం హైదరాబాద్ లో జరిగింది .జాతీయ జిసి సభ్యురాలుడాక్టర్ హరిప్రియ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ సెల్వరాజ్ జీని ముఖ్య అతిథిగా మరియు గౌరవ అతిథులుగా హాజరైనారు. డాక్టర్ ఈ సందర్భంగా అమితా రాణి మామ్ లోక్ అదాలత్ సభ్యురాలు, తెలంగాణమీడియేషన్ అండ్ ఆర్బిట్రేషన్ అసోసియేషన్ వ్యవస్థాపకురాలు మరియుసిఈఓ, డాక్టర్ అశ్వినిఅమరేశ్వర్ - వ్యవస్థాపక అధ్యక్షురాలు అసోసియేషన్ ఆఫ్ బిజినెస్ లీడర్స్ దేవకి తారా మామ్, జనరల్ సెక్రటరీ లతో కలిసి వినియోగదారుల అవగాహన భారత్ యాత్ర ఢిల్లీ సే ఢిల్లీతక్" పోస్టర్ డాక్టర్ సెల్వరాజ్ ఆవిష్కరించారు...వినియోగదారుల హక్కులనువిస్తృతంగా వ్యాప్తి చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ అమిత అన్నారు. సాధారణ సమాజంనుండి ఉన్నత సమాజానికి తిరిగి పొందే అవకాశం ఉందని, న్యాయ నిపుణుల ప్రాముఖ్యత మరియు వినియోగదారుల అవగాహనకు వారి సహకారంగురించి డాక్టర్ అశ్విని అమరేశ్వర్ మాట్లాడారు. మరింత ఎక్కువ మంది వినియోగదారులఅవగాహన కోసం మంచి పరిజ్ఞానం కలిగిన బృందం ఏర్పడటం అవసరమని శ్రీమతి దేవకి తారాఅన్నారు. సీపీ చట్టం 2019 యొక్క అధికారం మరియు బాధ్యతల గురించి సెల్వరాజ్ జీవివరించారు. డాక్టర్ హరిప్రియ "కన్స్యూమర్ అవేర్నెస్ భారత్ యాత్ర ఢిల్లీ సేఢిల్లీ తక్" యొక్క ప్రాముఖ్యత గురించి కృతజ్ఞతతో మాట్లాడారు. మా జాతీయచైర్మన్ డాక్టర్ అనంత్ శర్మ జీ, జాతీయ అధ్యక్షురాలు ప్రీతి పాండ్యా జీ, మా గౌరవనీయ వైస్ చైర్మన్ డాక్టర్ అరుణ్ జీ, సీనియర్ నేషనల్ జిసి సభ్యులు రాష్ట్ర ఈసీ, రవీందర్ రెడ్డి మరియు సిసిఐ సభ్యులు పాల్గొన్నారు.

# ఈనెల 4న శ్రీ హరి చందనం కవితా సంపుటి ఆవిష్కరణ

హైదరాబాద్ డిసెంబర్ 2 ఈనెల 4న ప్రముఖ రచయిత నేతాజీ రచించిన శ్రీ హరిచంద్ర కవితా సంపుటి ఆవిష్కరణ సభ రవీంద్ర భారతి సమావేశం తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఎవరు గ్రీన్ యూత్ అసోసియేషన్, మానస ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో ఈనెల నాలుగో తేదీ గురువారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని మానస ఆర్ట్స్ థియేటర్స్ అధ్యక్షులు బండారుపల్లి రామచంద్ర రావు తెలిపారు .నేటి నిజం పత్రిక సంపాదకులు బైసా దేవదాసు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పూర్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రంధాన్ని ఆవిష్కరిస్తారు అని తెలిపారు. డాక్టర్ మసన చిన్నప్ప డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి యాదగిరిగా పాల్గొంటున్నట్లు తెలిపారు.

# రెండవ దశ చివరి రోజు నామినేషన్ల జోరు









**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 02 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :**ఆదివారం నుండి గ్రామపంచాయతీ స్థానిక సమర పోరుకు నామినేషన్ల ప్రక్రియ మొదలైంది, ఆ ప్రక్రియ మంగళవారం చివరి రోజు కావడంతో, ఆందోలు నియోజకవర్గంలోని ఆందోల్ మండలం నుండి అక్సాన్ పల్లి, గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షబానా, తాలెల్మ, గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గంగాధర్ సునీత, డాకూర్ గ్రామం నుండి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వసంత్ రెడ్డి , నేరేడు గుంట, నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాజిరెడ్డి,రెబల్ గా రాజు పాటిల్, నేరడిగుంట, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఒగ్గు సాయి కిరణ్ యాదవ్ ,వట్పల్లి మండలం సాయి పేట,గ్రామం నుండి మహిళ అభ్యర్థి తోపాటు బిజెపి, బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులతో పాటు,వార్డు మెంబర్లు నామినేషన్లను ఆయా క్లస్టర్ పరిధిలోని ఎన్నికల అధికారులకు సమర్పించారు,ఈ నామినేషన్ వేసేందుకు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు దేవాలయాల వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు ప్రారంభించి, ర్యాలీగా కొనసాగి వారి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు,ఇక నామినేషన్ల పర్వం ముగిసింది. రేపటినుండి బరిలోనిలిచిన అభ్యర్థులను బుజగింపులు, అభ్యర్థులు సమర్పించిన పత్రాలు పరిశీలన అధికారులు చేపట్టనున్నారు. అన్ని సరైన పత్రాలు ఉన్న అభ్యర్థులు బరిలో ఉంటారని వారికి గుర్తులు కేటాయించడం జరుగుతుందని ఎన్నికల అధికారులు వెల్లడించారు.





జూబ్లీహిల్స్ MLA నవీన్ యాదవ్ ని ఆనంద్ నగర్ కాలనీ కమిటీ సభ్యులు కలసి కాలనీ అభివృద్ధి పనుల కోసం కలవడం జరిగింది
ఆనంద్ నగర్ కాలనీ అధ్యక్షులు NSK ఆకాష్. NSK రాజు .k బాలరాజ్‌నటరాజ్. జగ్ మోహన్ సింగ్.వీరచారి. సూర్జిత్ సింగ్. శేఖర్.అమర్ సింగ్. శోభ. కలవడం జరిగింది

## పారిశుద్ధ్య కార్మికురాలు స్రవంతి సేవాభావానికి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రశంస

### ఫేస్ బుక్, ఎక్స్ ఖాతాల్లో నిస్వార్థ యోధులు స్రవంతి మా జీహెచ్ఎంసీ కుటుంబం లో ఉండడం గర్వకారణం అంటూ మేయర్ పోస్ట్.







హైదరాబాదు, డిసెంబర్ 2, 2025:
సమాజ సేవకు పదవో, ఉన్నతోద్యోగమో కాదు మంచి మనసు ఉంటే చాలు అని నిరూపిస్తున్న జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికురాలు స్రవంతి నీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అభినందించారు.

గత పది సంవత్సరాల నుంచి పారిశుద్ధ్య కార్మికురాలిగా సేవలందిస్తున్న స్రవంతి, నలుగురికి ఉపయోగపడే విద్యే నిజమైన విద్య అన్న సందేశాన్ని ఓ సమావేశంలో విన్నారు.



ఆ ప్రేరణతో నాలుగేళ్ల క్రితం నుంచే స్థానికంగా పేద పిల్లలకు ఉచిత ట్యూషన్లు ప్రారంభించింది.
ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుండి 7.30 గంటల వరకు నర్సరీ నుండి ఆరో తరగతి వరకు పిల్లలకు పాఠాలు చెబుతూ ఇప్పటివరకు వందల మంది విద్యార్థులను అక్షరాస్యులను చేసింది.
ఆమె సేవాభావం పట్ల మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తన అధికారిక X, ఫేస్ బుక్ హ్యాండిల్‌లో ప్రశంసించారు.

"ఉదయం నగరాన్ని శుభ్రం చేసే మా జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికురాలు సాయంత్రం పేద పిల్లలకు గురువుగా మారడం నిజంగా అభినందనీయం. ఆమె సేవాభావం, సమాజాభ్యున్నతికి కట్టుబాటు ఎనలేనిది. ఇలాంటి నిస్వార్థ సేవా యోధులు మా జీహెచ్ఎంసీ కుటుంబంలో ఉండటం గర్వంగా ఉంది. ఇటువంటి నిజమైన హీరోలను జీహెచ్ఎంసీ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుంది."
అంటూ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అభినందించారు.

## ఫ్యూచర్ సిటీ ఎవరిని అడిగి కడుతున్నారు
## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు



హైదరాబాద్ డిసెంబర్ 2 తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డిపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మండిపడ్డారు. ఫ్యూచర్ సిటీకి నిధులు ఇవ్వకపోతే.. బిజెపిని భూస్థాపితం చేస్తామని రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజమే రేవంత్ రెడ్డి సర్కార్‌ను భూస్థాపితం చేస్తుందని అన్నారు. ఇప్పటివరకూ కేంద్రం ఏ సిటీకి నిధులు ఆపలేదని తెలిపారు. ఫ్యూచర్ సిటీ ఎవరిని అడిగి కడుతున్నారని ప్రశ్నించారు. ఇక నేషనల్ హెరాల్డ్ కేసు గురించి రామ చందర్‌రావు మాట్లాడుతూ.. నేషనల్ హెరాల్డ్ భూముల లెక్కలు ఎవరికీ తెలియదని, సుప్రీం కోర్టు తీర్పు ద్వారానే ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చిందని అన్నారు. డిజిటల్ ఇండియాలో అనేక మార్పులు జరుగుతాయని తెలిపారు. సంచార్ సాథీ కూడా డిజిటల్ ఇండియాలో భాగమే అని.. ఏ యాప్ తెచ్చినా అది ప్రజల సంక్షేమం కోసమే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్.. బిజెపిపై తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

## ఇబ్రహీంపట్నం ఎంఆర్ఓ పై అగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వసంత

నియోజకవర్గంలో తహసీల్దార్ పని తీరు మంచిగా లేదని కలెక్టర్ కు చెప్పిన వసంత ఇబ్రహీంపట్నం ఎంఆర్ ఓ వెంకటేశ్వర్లు పని తీరు పై ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మైలవరం ప్రజా దర్బార్ కార్యక్రమంలో అయన తహసీల్దార్ పని తీరు పై కలెక్టర్ కు చెప్పారు. రాష్ట్ర స్థాయి గ్రీవెన్స్ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తు పై తాను 10 సార్లు చెప్పిన కూడా తహసీల్దార్ ఈ సమస్యను పరిస్కారం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైలవరం నియోజకవర్గంలో తహసీల్దార్ అందరూ బాగానే పని చేస్తున్నారని ఇబ్రహీంపట్నం తహసీల్దార్ పని తీరు మంచిగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను పెండింగ్ లో పెడుతున్నారని ఎమ్మెల్యే వసంత అగ్రహం వ్యక్తం చేశారు.

# పార్లమెంట్ లో రామ్మోహననాయుడు వర్సెస్ మిథున్ రెడ్డి

విజయవాడ, డిసెంబర్ 2 అధికారంలో ఉంటే ఏది పడితే అది మాట్లాడితే చెల్లుబాటు అవుతుంది. కానీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదే రివర్స్ అవుతుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికిఅటువంటి పరిస్థితి ఎదురయింది. ఈరోజు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం అయ్యాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఏపీలో జరుగుతున్న పరిణామాలపై మాట్లాడారు. తన సొంత నియోజకవర్గంలో తనకు ఎదురైన పరిణామాలను వివరించారు. ఏపీలో ప్రజాస్వామ్యం లేదని.. ప్రత్యర్థులపై కేసులు, అరెస్టులు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో కేంద్రమంత్రికి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీటైన సమాధానం చెప్పారు. జగన్మోహన్ రెడ్డి వైఖరి పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఒక్క మాటలో చెప్పాలంటే రామ్మోహన్ నాయుడు ఒక్కసారిగా విరుచుకు పడుతుంటే పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సైలెంట్ కావాల్సి వచ్చింది. అయితే ఇదే మిథున్ రెడ్డి ఓ ఐదేళ్ల కిందట రామ్మోహన్ నాయుడు విషయంలో వ్యవహరించిన తీరు ఇప్పుడు చర్చకు వస్తోంది. నిండు సభలో సాటి తెలుగు ఎంపీ అని చూడకుండా.. కూర్చోరా భాయ్ నువ్వు మాట్లాడింది చాలు అంటూ ఎగతాళి చేస్తూ మాట్లాడారు. సీన్ కట్ చేస్తే సరిగ్గా ఐదేళ్ల తర్వాత చిన్న వయసులో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు ఉండగా? అప్పటికి ఇప్పటికీ అదే ఎంపి స్థానంలో ఉన్నారు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి.ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. సార్వత్రిక ఎన్నికల్లో సైతం ఆ పార్టీ జైత్రయాత్ర కొనసాగింది. 25 పార్లమెంట్ స్థానాలకు గాను 22 చోట్ల గెలిచింది ఆ పార్టీ. తెలుగుదేశం పార్టీ కేవలం మూడు స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. శ్రీకాకుళం నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు, గుంటూరు నుంచి గల్లా జయదేవ్, విజయవాడ నుంచి కేశినేని నాని మాత్రమే తెలుగుదేశం పార్టీ తరఫున గెలిచారు. అయితే సభలో ముగ్గురు టిడిపి ఎంపీలు ఉన్న గట్టిగానే వాయిస్ వినిపించేవారు. ముఖ్యంగా శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రత్యేక వాగ్దాటితో పార్లమెంటులో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన మాట్లాడుతున్నంత సేపు అధికారపక్షం తో పాటు విపక్షాలు సైతం ఆసక్తిగా గమనించేవి. చివరకు ప్రధాని నరేంద్ర మోడీ సైతం ఆశ్చర్యంగా చూసేవారు. ఒక విధంగా చెప్పాలంటే రామ్మోహన్ నాయుడు పనితీరును గుర్తించి చిన్న వయసులోనే పౌర విమానయాన లాంటి పెద్ద శాఖను అప్పగించారు. ఒక విధంగా చెప్పాలంటే రామ్మోహన్ నాయుడు గుర్తింపు వెనుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రచ్చగొట్టే ధోరణి ఉంది. ఏపీలో ప్రభుత్వ వైఫల్యాలను ఐదేళ్ల కాలంలో బాగానే ఎండగట్టారు రామ్మోహన్ నాయుడు.రామ్మోహన్ నాయుడు మూడుసార్లు ఎంపీగా గెలిచారు. అదే సమయంలో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సైతం రాజంపేట నుంచి వరుసగా హ్యాట్రిక్ విజయం సాధించారు. అయితే రామ్మోహన్ నాయుడుకు క్లీన్ ఇమేజ్ ఉంది. ఆయనను ఓడించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని ప్రయత్నం అంటూ లేదు. అయితే రామ్మోహన్ నాయుడు ఇప్పుడు కేంద్రమంత్రిగా ఉన్నారు. ఈరోజు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం అయ్యాయి. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అయితే ఏపీలో అరాచకాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పగా.. సభలో ఉన్న పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గట్టిగానే బదులు ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి ఆస్తులు, వివాదాలు, కేసులు, పాలన, ప్రత్యర్థులను వెంటాడిన తీరు, ఏపీ ఏ విధంగా నష్టపోయింది అనే అంశాలను గుక్క తిప్పుకోకుండా చెప్పగలిగారు రామ్మోహన్ నాయుడు. దీంతో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మౌనంగా ఉండి పోవాల్సి వచ్చింది.

ఈ నేపథ్యంలో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి రామ్మోహన్ నాయుడు విషయంలో గతంలో వ్యవహరించిన వీడియోను ఎక్కువ మంది వైరల్ చేస్తున్నారు. నాటి మిథున్ రెడ్డి ప్రవర్తనకు ఇప్పుడు దీటైన సమాధానం చెప్పారంటూ రామ్మోహన్ నాయుడుకు అభినందనలు వెలువెత్తుతున్నాయి.

# బంగారం ధరలకు రెక్కలు



ముంబై, డిసెంబర్ 2, (న్యూస్ పల్స్) బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. ధరలకు ఎక్కడా బ్రేక్ అనేది పడటం లేదు. రోజూ ఎంతకొంత పెరుగుతూనే సరికొత్త రికార్డులు నమోదు చేస్తున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక పరిణామాలతో రేట్లు పెరుగుతూ గోల్డ్ ప్రియులను షాక్‌కు గురి చేస్తున్నాయి. బంగారంతో పాటు వెండి ధరలు కూడా అదే స్థాయిలో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం దాదాపు తులం బంగారం లక్షన్నరకు చేరుకోగా.. సామాన్య, మధ్యతరగతి జనం షాపుల వద్దకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. దీంతో పెళ్లిళ్ల సీజన్ల సమయంలో కూడా బంగారం షాపులు వెలవెలపోయి దర్శనమిస్తున్నాయి. కస్టమర్లు రాకపోవడంతో బంగారం షాపులకు కూడా డిమాండ్ ఉండటం లేదనే చెప్పుకోవాలి.ఈ క్రమంలో బంగారం ధరలపై మరో షాకింగ్ న్యూస్ వచ్చింది. మరికొన్ని వారాల్లో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆరు నుంచి ఏడు వారాల తర్వాత బంగారం ధరలు మరింత చేయనున్నాయని బిజినెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గత వారం బంగారం ధరలు 3 శాతం పెరిగాయి. ఈ వారం సరికొత్త రికార్డును సృష్టించే అవకాశముందని చెబుతున్నారు. పది గ్రాములకు రూ.5 వేల వరకు పెరగొచ్చనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. ఇండియాలో పెళ్లిళ్ల సీజన్‌తో పాటు ఊా సెంట్రల్ బ్యాంక్ త్వరలో వడ్డీ రేటును తగ్గించే అవకాశముంది. ఇక రష్యా, నాటో, ఉక్రెయిన్ మధ్య వివాదం ముదురుతోంది. ఈ కారణాలు బంగారం ధరల పెరుగుదలకు దారితీయవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి.ఈ సంవత్సరంలో బంగారం ధరలు 60 శాతం పెరిగాయి. అక్టోబర్ 17న దేశ ఫ్యూచర్స్ మార్కెట్లో బంగారం ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంది.ఈ వారంలో మరింత గరిష్ట స్థాయికి చేరుకునే ఛాన్స్ ఉందని బిజినెస్ వర్గాలు అంచనా కడుతున్నాయి. ఒకవేళ ఇదే జరిగితే బంగారం ప్రియులకు షాక్‌గా చెప్పుకోవచ్చు.

# కొత్త స్ట్రాటజీలో వైసీపీ

కాకినాడ, డిసెంబర్ 2, వచ్చే ఎన్నికలే ధ్యేయంగా రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్నాయి. అవి చేయని ప్రయత్నం అంటూ లేదు. తెలుగుదేశం పార్టీ కూటమిలో జనసేన, బిజెపి ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే ఉంది. టిడిపి కూటమికి కాపులతో పాటు కమ్మ సామాజిక వర్గం అండగా ఉంది. మొన్నటి ఎన్నికల్లో బీసీలు సైతం అండగా నిలవడంతో కూటమి ఘనవిజయం సాధించింది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రెడ్డి సామాజిక వర్గంతో పాటు దళిత ఓటు బ్యాంకు ఉంది. అయితే ఆ రెండు సామాజిక వర్గాల్లో సైతం మొన్నటి ఎన్నికల్లో చిన్నపాటి చీలిక వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణ పరాజయానికి కూడా అది ఒక కారణం. అయితే ఏపీలో పెద్ద సామాజిక వర్గంగా ఉన్న కాపులు ఎవరికి మద్దతు తెలిపితే వారే విజయం సాధిస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు అదే కాపు సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కాపుల్లో చీలిక తెచ్చి రాజకీయ లబ్ధి పొందాలని భావిస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే దళిత కార్డు ఒకటి బయటకు వచ్చింది. కాపులు, దళితులు కలిస్తే రాజ్యాధికారం తప్పకుండా లభిస్తుందని దళిత వర్గానికి చెందిన ఐపిఎస్ అధికారి సునీల్ కుమార్ చేసిన ప్రకటన ఇప్పుడు కొత్త చర్చకు దారితీస్తోందిదళిత మహాసభల కు సంబంధించిన కార్యక్రమం ఒకటి జరిగింది. అందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐపీఎస్ సునీల్ కుమార్ కాపులతో దళితులు చేతులు కలపాలని.. అప్పుడే కాపులకు దూరమైన రాజ్యాధికారం దక్కుతుందని ఆయన వ్యాఖ్యలు చేశారు. పనిలో పనిగా డిప్యూటీ సీఎం పదవిని జడ శ్రావణ్ కుమార్ లాంటి నేతలు తీసుకోవాలని చెప్పడం ద్వారా అసలు విషయాన్ని చెప్పేసారు. గత కొద్ది రోజులుగా కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు జడ శ్రవణ్ కుమార్. 2024 ఎన్నికలకు ముందు శ్రావణ్ కుమార్ తెలుగుదేశానికి అనుకూలంగా ఉండేవారు. కానీ ఎన్నికల్లో సరైన ప్రాధాన్యం, ఆపై తాను కోరిన వారికి సీట్లు ఇవ్వకపోవడంతో శ్రవణ్ కుమార్ లో మార్పు వచ్చింది. క్రమేపి ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యారు. మరోవైపు సునీల్ కుమార్ సైతం వైసీపీ హయాంలో ఇంటలిజెన్స్ ఐజిగా పనిచేశారు. అప్పట్లో టిడిపి కూటమి నేతలను వేధించారన్న ఆరోపణలు ఉన్నాయి. అదే సునీల్ కుమార్ నోటి నుంచి కాపులు, దళితులు కలవాలన్న కామెంట్ రావడం.. జడ శ్రవణ్ కుమార్ ప్రస్తావన రావడంతో దాని వెనుక వైసీపీ ప్రయోజనాలు ఉన్నాయని అర్థమవుతోంది.కూటమికి అండగా ఉన్నారు కాపులు. గత కొద్ది రోజులుగా కాపు సామాజిక వర్గం విషయంలో కమ్మ సామాజిక వర్గం దాడులకు తెగబడుతోందని వైసీపీ ప్రచారం చేసుకుంటూ వస్తోంది. కాపులకు సంబంధించిన ఏ అంశం బయటకు వచ్చిన దానిని తెర పైకి తెస్తూ రాజకీయ ప్రయోజనాలను దక్కించుకోవాలని ఉబలాటపడుతోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అందుకే ఇప్పుడు దళిత కార్డును ఉపయోగించి? కాపుల్లో చీలిక తెచ్చే ఆలోచనలో ఉన్నట్టు కనిపిస్తోంది. లేకుంటే ఇప్పటివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దళితులు అండగా ఉంటూ వచ్చారు. వారిలో సైతం మార్పు కనిపిస్తోంది. ఇంకో వైపు చూస్తే కాపులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని నమ్మేస్థితిలో లేరు. అందుకే కూటమితో పాటు జనసేనకు అండగా నిలిచే కాపులను డైవర్ట్ చేస్తే.. మిగతా వర్గాలతో ఈజీగా అధికారంలోకి రావచ్చు అని జగన్ భావిస్తున్నట్లు కనిపిస్తోంది. అయితే కుల సమీకరణలతోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తూ వచ్చింది. టిడిపి హయాంలో ఉన్న కాపు రిజర్వేషన్ ఉద్యమం వైసీపీ రాగానే ఆగిపోయింది. ఇప్పుడు చూస్తుంటే కాపులతో దళితులు చేతులు కలపాలి అన్న డిమాండ్ వచ్చింది. మొత్తానికి అయితే జగన్ గట్టి ప్లానే వేసినట్లు తెలుస్తోంది. మరి అది వర్కౌట్ అవుతుందా? లేదా? చూడాలి.

# బీజేపీ గూటికి విడుదల రజనీ...



గుంటూరు, డిసెంబర్ 2, చిలుకలూరిపేట వైసీపీ ఇంచార్జ్, మాజీ మంత్రి విడదల రజనీ వైసీపీకి గుడ్ బై చెప్పాలని నిర్ణయించుకున్నారని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఒకటి, రెండు రోజుల్లో దీనిపై అధికారిక ప్రకటన చేస్తారని అంటున్నారు. అయితే ఆమె ఏ పార్టీలో చేరుతారన్నదానిపై క్లారిటీ లేదు. గతంలో హడావుడి చేసే ఆమె ఇటీవల రాజకీయంగా సైలెంట్ గా ఉన్నారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. విడదల రజనీ గత ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేసి యాభై వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. అక్కడ అయితే గెలవడం కష్టమని 2019లో తాను పోటీ చేసి గెలిచిన చిలుకలూరిపేట నియోజకవర్గానికే మళ్లీ వచ్చారు. అక్కడ ఏడాదిగా పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ ఇటీవల పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి .. గుంటూరు జిల్లాలో ఇంచార్జులను మార్చాని నిర్ణయించుకున్నారు. రేపల్లెలో పార్టీ నేతలు ఎవరూ బలంగా లేకపోవడం, సామాజిక సమీకరణాలతో విడదల రజనీని అక్కడ పని చేసుకోవాలని సూచించారు. విడుదల రజనీ భర్త కాపు సామాజికవర్గం, ఆమె ముదిరాజ్ వర్గానికి చెందిన వారు. ఈ కారణంగా రేపల్లెలో అయితే సామాజికపరంగా కలసి వస్తుందని అక్కడకు వెళ్లి పని చేసుకోవాలని సూచించారు. రేపల్లె వైసీపీ నేత మోపిదేవి వెంకటరమణారావు టీడీపీలో చేరిపోయారు. రాజ్యసభ సభ్యత్వాన్ని కూడా వదులుకున్నారు. ఆయన మళ్లీ వైసీపీలోకి వచ్చే అవకాశం లేదు. అలాగే గత ఎన్నికల్లో వైసీపీ త రఫున పోటీ చేసిన మాజీ మంత్రి ఈపూరి సీతారావమ్మ కుమారుడు ఈపూరి గణేష్ సమర్థంగా పని చేయడం లేదని ఆయన వల్ల కాదని వైసీపీ అధినాయకత్వం క్లారిటీకి వచ్చింది. అందుకే మార్చాలని నిర్ణయించుకుంది.కానీ టీడీపీకి కంచుకోట లాంటి రేపల్లే నియోజవకర్గానికి వెళ్లి తాను మరోసారి రాజకీయంగా బలవడానికి సిద్ధంగా లేనని విడదల రజనీ చెబుతున్నట్లుగా తెలుస్తోంది. చిలుకలూరిపేట నియోజవకర్గంలోనే ఇంచార్జ్ గా కొనసాగిస్తే తాను పార్టీలో ఉంటానని మరోసారి మార్చాలని అనుకుంటే తాను పార్టీ మారిపోతానని ఆమె పార్టీ ముఖ్యులకు సంకేతాలు పంపారు. అయితే పార్టీ నుంచి ఆమెకు ఇంకా సానుకూల స్పందన లేదు. అందుకే ఆమె పార్టీ మారిపోతారన్న లీకులు వస్తున్నాయని చెబుతున్నారు. ఒక వేళ జగన్.. మనసు మార్చుకుని చిలుకలూరిపేట ఇంచార్జ్ గానే కొనసాగాలని ఆఫర్ ఇస్తే.. విడదల రజనీ పార్టీ మారే అవకాశాలు లేవని చెబుతున్నారు. జనసేన, బీజేపీతో .. విడదల రజనీ వర్గీయులు ఇప్పటికే సంప్రదింపులు జరిపినట్లుగా తెలుస్తోంది.

# కల్తీనెయ్యి... పరకామణి.. నెక్స్ట్ ఎవరంటూ తీవ్ర చర్చ

తిరుమల, డిసెంబర్ 2, అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి కథ తెల్చే పనికి వేళయింది. కల్తీ నెయ్యి కేసు నిజాలు తేల్చే పనిలో ఉన్న సిట్ ఫైనల్ చార్జ్ షీట్ దాఖలు చేయబోతోంది. ఇప్పటికే 29 మంది నిందితులను కేసులో చేర్చి పలువురిని విచారించిన సిట్ 9 మందిని అరెస్టు చేసింది. మరికొద్ది మందిని నిందితులుగా చేర్చేందుకు మెమోలు దాఖలు చేసింది. అంతేకాకుండా.. గత ప్రభుత్వంలో టీటీడీ చైర్మన్ గా, ఈఓలుగా పనిచేసిన వారిని విచారించింది. డెయిరీ యాజమాన్యాలను, నిందితులను జైలుకు పంపింది. ఇప్పుడు టిటిడి అధికారుల అరెస్టులకు సిద్ధం కావడం.. ఇన్వెస్టిగేషన్ స్పీడ్ అవ్వడంతో.. ఉద్యోగుల్లో భయాందోళనలకు కారణం అయ్యింది. నెక్స్ట్ ఎవరంటూ తీవ్ర చర్చ జరుగుతోంది.దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి కేసు విచారణ తుది దశకు చేరుకుంది. ఔఆఆః కాఫ్ నివేదిక ఆధారంగా నెయ్యిలో కల్తీని గుర్తించిన టిటిడి శ్రీవారి భక్తులకు అత్యంత ప్రీతి పాత్రమైన లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారన్న అభియోగాలు, ఆరోపణల్లో నిజాలు నిగ్గు తేల్చే పనిలో ఇన్వెస్టిగేషన్ కొనసాగిస్తోంది. సీబీఐ నేతృత్వంలోని 5 మంది సభ్యులతో ప్రత్యేక దర్యాప్తు బృందం డిసెంబర్ 15 లోపు ఫైనల్ చార్జ్ షీట్ దాఖలు చేయాలని నిర్ణయించింది. సిట్‌లో సీబీఐ తరపున మురళి రాంబా కీలకంగా వ్యవహరిస్తుండగా సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో సిట్ పని పూర్తి చేస్తోంది. క్షేత్రస్థాయిలో దర్యాప్తు పూర్తి చేసిన సిట్ అలిపిరిలోని భూదేవి కాంప్లెక్స్ కేంద్రంగా ఏడాదిగా విచారణ చేస్తోంది.ఇందులో భాగంగానే కల్తీ నెయ్యి కేసు దర్యాప్తు తుది దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలోనే టీటీడీ ఉద్యోగుల్లో కల్తీ నెయ్యి కేసు భయం నెలకొంది. కేసులో ಒ29 గా టీటీడీ ప్రొక్యూర్మెంట్ జీఎం గా పనిచేసిన సుబ్రహ్మణ్యం అరెస్ట్ కావడంతో ఫియర్ పిక్స్ కు చేరుకుంది. ఇప్పటికే నిందితులుగా ఉన్న ఉద్యోగులను కూడా అరెస్టు చేసే అవకాశం ఉందని బావిస్తున్న పరిస్థితి వెంటాడుతోంది. అంతేకాకుండా.. పలువురిని విచారించే అవకాశం కూడా ఉన్నట్లు సమాచారం..సుబ్రహ్మణ్యం రిమాండ్ రిపోర్టులో కల్తీ నెయ్యి సరఫరాపై సంచలన విషయాలు బయటపడ్డాయి. కల్తీ నెయ్యిని స్వచ్ఛమైన ఆవు నెయ్యిగా టీటీడీకి సరఫరా జరిగేలా సహకరించింది సుబ్రహ్మణ్యమే నని సిట్ రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. బోలే బాబా డయిరీ నుంచి రూ. లక్షల్లో లంచం, విలువైన కానుకలు సుబ్రహ్మణ్యం అందుకున్నట్లు సిట్ నిర్ధారణకొచ్చింది.బోలే బాబా, వైష్ణవి డయిరీలను తనిఖీ చేయడానికి వెళ్లిన అధికారులు విలువైన వస్తువులు, నగదు పొందినట్లు రిమాండ్ రిపోర్టులో స్పష్టం చేసింది. కేసులో ಒ24 గా ఉన్న చిన్నఅప్పన్న కు సహకరించి నెయ్యి సప్లై చేసిన కంపెనీలతో సుబ్రహ్మణ్యంతో పాటు మరికొందరు లాలూచీ పడినట్లు సిట్ గుర్తించింది. మైసూర్ ల్యాబ్ రిపోర్టును దాచి బోలే బాబా డయిరీ కి రెండు దఫాల్లో దాదాపు 1.20 లక్షల కిలోల దాకా నెయ్యి సరఫరాకు ఆర్డర్ల ను ఇవ్వడంలో సుబ్రహ్మణ్యం కీలకపాత్ర పోషించినట్లు సిట్ తెలిపింది. నెయ్యి సరఫరాకు సాంకేతికంగా అర్హత పొందిన సంస్థలకు లబ్ది చేకూర్చేలా టెండర్ల ప్రక్రియను నిర్వహించేలా అప్పటి టిటిడి ప్రొక్యూర్మెంట్ జిఎం సుబ్రహ్మణ్యం ప్రయత్నించినట్లు సిట్ పేర్కొంది.మరోవైపు కల్తీ నెయ్యి కేసు దర్యాప్తును ముగించే దశలో ఉన్న సిట్ టిటిడి మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని హైదరాబాదులో, టీటీడీ మాజీ ఈఓ ధర్మారెడ్డిని తిరుపతిలో రెండు రోజులు పాటు విచారించింది. ఇలా కల్తీ నెయ్యి సరఫరా కేసులో అప్పటి పాలకమండలిని, అధికారులను, నెయ్యి సరఫరా చేసిన సంస్థల ప్రతినిధులను, సహకరించిన వారిని విచారించింది. అయితే టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా కేసులో ఉద్యోగుల పాత్ర కూడా కీలకమని సిట్ విచారణలో తేరడంతో ఇప్పుడు కొందరు ఉద్యోగుల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. ఈ నేపథ్యంలోనే ಒ24 నుంచి ಒ36 వరకు మరో 12 మంది నిందితులను కేసులో చేర్చేందుకు సిట్ సిద్ధమైంది. ఈ మేరకు నెల్లూరు కోర్టులో మెమో దాఖలు చేసింది.నిందితుల్లో 7 మంది టిటిడి ఉద్యోగులు తోపాటు 5మంది డయిరీ లకు చెందిన వారుగా పేర్కొన్న సిూట్ అధికారులు.. 2019 నుంచి టిటిడి ప్రొక్యూర్మెంట్ జనరల్ మేనేజర్ లుగా, వేర్ హౌసింగ్, గోశాల డయిరీ ఉద్యోగులు గా పనిచేసిన వారిని నిందితులుగా తేల్చింది. డెయిరీ శాంపిల్స్ సేకరించి నిపుణుల నివేదిక ఇవ్వాలని 2022 మే నెలలో అప్పటి టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆదేశించగా ఇదే అదునుగా అక్రమాలు జరిగినట్లు సిట్ భావిస్తోంది.. 2018 నుంచి 2024 వరకు నెయ్యి సరఫరా చేసిన డయిరీ ప్లాంట్ సందర్శించిన నిపుణులు కమిటీ నివేదికను, ల్యాబ్ రిపోర్టులను పక్కన పెట్టి ఇదే అవకాశంగా చేసుకుని కొందరు డయిరీ యాజమాన్యాల నుంచి ముడుపులు, కానుకలను పొందినట్లు సిట్ తేల్చింది. ఇలా కక్కుర్తి పడ్డ వారిలో నిపుణులు, టిటిడి ప్రొక్యూర్మెంట్ జీఎంలు, కొందరు ఉద్యోగులు ఉన్నట్లు సిట్ ఛార్జ్ షీట్ కూడా వేయబోతుండటం సంచలనంగా మారింది.

# కేబినెట్ ప్రక్షాళన

## శ్రీధర్ బాబుకు కీలక బాధ్యతలు



హైదరాబాద్, డిసెంబర్ 2, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో త్వరలో పునర్వ్యవస్థీకరణ జరగబోతోంది. మరో వారం, పదిరోజుల్లో ఈ మార్పులు ఉండే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో సుమారు నలుగురు లేదా ఐదుగురు మంత్రులను తప్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ పునర్వ్యవస్థీకరణలో ముఖ్యంగా కొత్త వారికి చోటు కల్పించడంతో పాటు, పార్టీ విధేయత, సామాజిక సమీకరణాలు కీలకంగా మారనున్నాయికాంగ్రెస్ పార్టీకి ఇటీవలే తిరిగి వచ్చిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లా రాజకీయాలపై ఇది ప్రభావం చూపనుంది.ప్రస్తుత మంత్రుల్లో ఒకరైన జూపల్లి కృష్ణారావును మంత్రివర్గం నుండి తప్పించే అవకాశం ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.కొండా సురేఖ స్థానంలో ఉత్తమ్ పద్మావతికి అవకాశంమంత్రి కొండా సురేఖను తప్పించి, ఆమె స్థానంలో మాజీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీమణి, మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి మంత్రి పదవి దక్కవచ్చని తెలుస్తోంది.ప్రస్తుతం మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కేంద్ర రాజకీయాలకు పంపి, ఏఐసీసీలో కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు సమాచారం.మంత్రి పొన్నం ప్రభాకర్ను తప్పించి, ఆయన స్థానంలో ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్కు మంత్రివర్గంలో చోటు కల్పించే యోచనలో అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది. పొన్నం ప్రభాకర్‌ను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించే అవకాశం ఉంది.ప్రస్తుత మంత్రి శ్రీధర్ బాబును కీలకమైన హోంమంత్రిత్వ శాఖకు మార్చడంతో పాటు, రాష్ట్ర పీసీసీ చీఫ్ బాధ్యతలను కూడా అప్పగించే ఆలోచనలో పార్టీ నాయకత్వం ఉన్నట్లు సమాచారం.ఈ పునర్వ్యవస్థీకరణ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన టీమ్‌ను మరింత బలోపేతం చేసుకోవాలని, వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సామాజిక, ప్రాంతీయ సమతుల్యతను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాజకీయ

# హైదరాబాద్ సిటీపై కోకాపేట ఎఫెక్ట్ సొంత ఇంటి కలగా మారుతున్న వేళ

హైదరాబాద్, డిసెంబర్ 2, హైదరాబాద్‌లో ఇప్పుడు ఔటర్ రింగ్ రోడ్ సమిపానికి వెళ్లి ఓ 1000 ఎస్ఎఫ్టీ అపార్టుమెంట్ కొనుక్కోవాలంటే కనీసం కోటి రూపాయలు అవుతోంది. ఇక స్కై స్క్రాపర్లలో అయితే కనీసం రెండు కోట్లు అవుతోంది.

ఓ మధ్యతరగతి జీవి .. కోటి పెట్టి ఇల్లు కొనగలరా?. రూ. 50 లక్షలు అయితేనే జీవితాంతం ఈఎంఐ కట్టుకుంటూ ఓ ఇల్లు కొనగలరు?. అలాంటి పరిస్థితుల్లో భూముల రేట్లను వేలం పెట్టి మరీ రికార్డుల మీద రికార్డులు సృష్టించే దిశగా అమ్ముతూంటే.. ఇక మధ్యతరగతికి అందుబాటులో ఇళ్లు ఉంటాయా?ప్రభుత్వం కోకాపేట్‌లో భూములు వేలం వేస్తోంది. ఒక్క ఎకరానికి 150 కోట్లు దాటిపోతోంది. ఈ ధరలు చూస్తుంటే సామాన్యులకు ఇల్లు కొనడం కలలా మారిపోయింది. ఈ వేలాలు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు బాగా లాభం చేస్తున్నాయి. బడా రియల్ ఎస్టేట్ సంస్థలు భూములు కొని లగ్జరీ ఫ్లాట్లు కడుతున్నాయి. కోకాపేటలో ఒక్కో ఫ్లాట్ 4 నుంచి 10 కోట్ల వరకు ఉంటుంది. ఈ ఫ్లాట్లు కొనేవాళ్లు కేవలం బాగా సంపాదించే వాళ్లే. కోకాపేట్ ధరలు పెరిగితే దాని పక్కనే ఉన్న మణికొండ, నర్సింగి, గచ్చిబౌలి ధరలు కూడా పెరుగుతాయి. ఆ తెల్లాపూర్, ఆ తర్వాత కొల్లూరు వరకూ ఇప్పుడు మధ్యతరగతి వాళ్లు హైదరాబాద్‌లో ఇల్లు కొనాలంటే కనీసం 1.5 నుంచి 2 కోట్లు కావాలి. ప్రభుత్వానికి వేలం ద్వారా వేల కోట్లు వస్తున్నాయి. ఆ డబ్బుతో రోడ్లు, మెట్రో విస్తరణ, ఇతర అభివృద్ధి పనులు చేస్తామని అంటోంది. కానీ పథకాల అమలు కోసమే అని అందరికీ తెలుసు. ఇప్పుడు హైదరాబాద్‌లో రెండే రకాల ఇళ్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి ? చాలా ఖరీదైన లగ్జరీ ఫ్లాట్లు, లేదా నగరం బయట చాలా దూరంలో ఉండే చిన్న ఫ్లాట్లు. మధ్యలో మధ్యతరగతి వాళ్లకు తగిన ఇళు _ దాదాపు లేవు. గతంలో బంజారా హిల్స్, జూబ్లీ హిల్స్ మాత్రమే ఖరీదుగా ఉండేవి. ఇప్పుడు కోకాపేట్, గచ్చిబౌలి కూడా అలాంటి స్థాయికి వచ్చేశాయి. ఇక హైదరాబాద్ నగరం మొత్తం మధ్యతరగతి వారికి ఇల్లు లేదు అన్నట్టు మారిపోతోంది. ప్రభుత్వం ఇలాగే వేలాలు పెడుతూ పోతే రేపు మధ్యతరగతి వాళ్లు నగరం బయటకు వెళ్లిపోవాల్సి వస్తుంది. లేదా ఇల్లు కొనే కలనే వదులుకోవాల్సి వస్తుంది. డబ్బు ఉన్నవాళ్లకు హైదరాబాద్ స్వర్గం అయిపోతోంది. డబ్బు లేని వాళ్లకు ఇక్కడ స్థలం లేకుండా పోతోంది.ప్రభుత్వం ఆదాయం మాత్రమే చూసుకుంటోంది. వేలం వల్ల ఏర్పడే సామాజిక, ఆర్థిక పరిస్థితుల మార్పును ఊహించడం లేదు. కొంత మంది బిల్డర్లు భారీగాఖర్చు పెట్టి భూములు కొనుగోలు చేయడం వల్ల ఆ ప్రభావం హైదరాబాద్ మొత్తం పడుతుంది. రియల్ ఎస్టేట్ భూమ్ ఉందని చెప్పి అన్ని చోట్లా ధరలు పెంచుతారు. గత కొంత కాలంగా ఇదే జరుగుతోంది. చిన్న బిల్డర్లు.. ఏ సౌకర్యాలు లేని అపార్టుమెంట్లలోనే ఇప్పుడు డబుల్ బెడ్ రూం 70 లక్షలకు అమ్ముతున్నారంటే.. ఇక సామాన్యుడు ఎలా సొంత ఇంటి కలను నిజం చేసుకోగలడు. హైదరాబాద్‌లో ఒక్క ఐటీ వర్గం... అది కూడా ఉన్న వైట్ కాలర్ జాబ్స్ చేసే వారికి మాత్రమే ప్రస్తుతం ఇళ్ల కొనుగోలుకు అందుబాటులో ఉన్నాయి.

వారి డిమాండ్ పరిమితం. త్వరలో ఈ బూమ్ బద్దలయ్యే అవకాశం ఉంది. మరో వైపు మధ్యతరగతికి అందుబాటు ధరల ఇళ్లను నిర్మించడానికి సిద్ధమే కానీ.. భూమి తక్కువ ధరకు ప్రభుత్వం ఇస్తే చాలని అంటున్నారు. వందల కోట్లు పెట్టి భూమి కొని.. తక్కువ ధరలకు ఎలా అమ్ముతామని ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వం ఆదాయం కోసమే వేలం వెర్రిగా భూములను వేలం వేస్తే.. ఆ ప్రభావం మధ్యతరగతిపై ఎక్కువగా పడుతోంది. దీనికి పరిష్కారాన్ని ప్రభుత్వం కూడా ఆలోచించాల్సిందే.

# కుమార్తె ప్రేమ వివాహం.. కుటుంబ సభ్యులు ఏం చేశారంటే?

హైదరాబాద్, డిసెంబర్ 2, నేటి కాలంలో ప్రేమ వివాహాలు సర్వసాధారణంగా మారిపోయాయి. అడ్డు చెప్పిన కుటుంబ సభ్యులను లెక్కచేయకుండా యువతి యువకులు ప్రేమ వివాహాలు చేసుకుంటున్నారు. పైగా ఇటీవల కాలంలో ప్రేమ వివాహాలలో సినిమాలను మించి మలుపులు చోటు చేసుకుంటున్నాయి. దాడులకు దిగడం.. ప్రతిదాడులకు వెనుకాడకపోవడం.. దారుణాలకు పాల్పడడం వంటి ఘటనలు ప్రేమ వివాహాల సమయంలో చోటు చేసుకుంటూనే ఉన్నాయి.ఇన్ని ఘటనలు జరుగుతున్నప్పటికీ తమ పిల్లల మనస్తత్వాలను పెద్దలు అర్థం చేసుకోలేకపోతున్నారు. పెద్దలకు తగ్గట్టుగా పిల్లలు ఉండలేకపోతున్నారు. ఇలా పరస్పరం ఘర్షణ పూరితమైన వాతావరణంలో ప్రేమ వివాహాలు జరుగుతున్నాయి. కొన్ని సందర్భాలలో ప్రేమ వివాహాలలో ఊహించని దారుణాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఇటువంటి ఘటనల వల్ల ప్రాణాలు కూడా పోతున్నాయి. ఇన్ని జరుగుతున్నప్పటికీ పిల్లల్లో మార్పు రావడం లేదు. పెద్దలకు జ్ఞానోదయం కలగడం లేదు.తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాకు చెందిన ముత్తుకుమార్ అనే యువకుడు గుంటూరు జిల్లాకు చెందిన మాధవి అనే యువతిని గత నెల 16న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కొండగట్టు ఆలయంలో పెళ్లి చేసుకున్నాడు. ఈ విషయం మాధవి కుటుంబ సభ్యులకు తెలిసింది. దీంతో వారు వాహనాలలో వచ్చారు. ముత్తుకుమార్ ఉంటున్న ఇంటి అడ్రస్ తెలుసుకుని నేరుగా అక్కడికి వెళ్లారు. తమ కూతురిని వాహనంలో ఎక్కించుకొని బలవంతంగా తీసుకెళ్లారు. ఈ దృశ్యం చూస్తుంటే ప్రేమిస్తే సినిమా మాదిరిగా కనిపించిందని చుట్టుపక్కల వారు అంటున్నారు. వచ్చిన వారంతా ప్రత్యేకమైన వాహనాలలో.. మందీ మార్బలం తో కనిపించారు. దీంతో చుట్టుపక్కల వారు భయభ్రాంతులకు గురయ్యారు.తమ ఇంటి మీదికి వచ్చి.. తమ కుమారుడు వివాహం చేసుకున్న అమ్మాయిని అలా బలవంతంగా తీసుకెళ్లడం పట్ల ముత్తుకుమార్ కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాదు మాధవిని తీసుకెళ్తున్న సమయంలో ఆమె కుటుంబ సభ్యులు ముత్తుకుమార్, అతని కుటుంబ సభ్యుల మీద దాడి చేశారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి. అంతేకాదు దాడికి సంబంధించిన దృశ్యాలు కూడా సమీపంలో ఉన్న సీసీ కెమెరాలలో రికార్డు అయ్యాయి. దీంతో ముత్తుకుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మొత్తానికి ఈ ఘటన మల్యాల ప్రాంతంలో సంచలనం సృష్టించింది.ముత్తుకుమార్ తో ప్రేమ వ్యవహారం మాధవి ఇంట్లో ఇటీవల తెలిసింది. దీంతో ఆమెను బయటికి వెళ్లకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్త పడ్డారు. అయితే మాధవి ఇంట్లో వాళ్లకు తనకు అనారోగ్యంగా ఉందని చెప్పి బయటకు వచ్చింది. ముత్తు కుమార్ ఆమెను అక్కడి నుంచి జగిత్యాల తీసుకువచ్చాడు. తన కుటుంబ సభ్యుల అండదండలతో గత నెల 16న కొండగట్టు ఆలయంలో పెళ్లి చేసుకున్నాడు. ఈ విషయం తెలిసిన మాధవి కుటుంబ సభ్యులు ప్రత్యేకమైన వాహనాల వచ్చి ఆమెను తీసుకెళ్లారు. చివరికి ముత్తుకుమార్ కుటుంబ సభ్యులపై దాడి కూడా చేశారు.

## 7న జాకీర్ హుస్సేనకు నివాళిగా సంగీత ప్రదర్శన

ఈ నెల 7న ఉస్తాద్ జాకిర్ హుస్సేనకు నివాళిగా మాదాపూర్ లోని శిల్పకళా వేదికపై సితార్లో సిద్ధహస్తు డైన నీలాద్రికుమార్ సంగీత ప్రదర్శన ఇవ్వనున్నారు. ముంబైలోని ఎన్ఎంఏసీ సీలో తన తొలి ప్రదర్శన ఇచ్చిన ఆయన ప్రస్తుతం ఆర్ఎన్హెచ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. బేగంపేటలోని పర్యాటక భవన్లో ఆర్ఎన్ హెచ్ ఈవెంట్స్ వ్యవస్థాపకురాలు రేష్మ నవాజ్ హుస్సేన్, డైరెక్టర్ ముఖేష్ అగర్వాల్ కార్యక్రమ వివరాలు వెల్లడించారు. పలువురు కళా కారులు ఇందులో పాల్గొని అలరిస్తారని తెలిపారు.

## నగరంలో మళ్లీ ఐటి అధికారుల సోదాలు

హైదరాబాద్ నగరంలో మళ్ళీ ఐటీ అధికారుల సోదాలు జరిగాయి. ఈ సారి వూడ్ బ్రిడ్జి హోటల్ పై అలాగే యజమాని ఇంటిలో కూడా సోదాలు జరిగాయి. ఇటీవల పిస్తా హౌస్, మెహెఫిల్, షా గౌస్ హోటల్లు, యజమానుల ఇల్లు, కార్యాలయాలల్లో ఐటీ అధికారులు తనిఖీలు చేసిన విషయం తెలిసిందే. మంగళవారం నాడు వూడ్ బ్రిడ్జి హోటల్ పై అలాగే యజమాని ఇంటిలో కూడా సోదాలు జరిగాయి. షా గౌస్, పిస్తా హౌస్, మెహెఫిల్ యాజమానులకు వుడ్ బ్రిడ్జి యజమానులకు ఉన్న సంబంధాలుపై ఐటీ అధికారులు ఆరా తీస్తున్నారు. బ్లాక్ మనీ తో పాటు పన్ను ఎగవేతకు పాల్పడిన వారిపై తనిఖీలు చేస్తున్నారు ఐటీ అధికారులు.

## దేశంలో ఏడో ర్యాంక్

### తెలంగాణలో మొదటి స్థానం

### -ఉత్తమ పోలీస్ స్టేషన్గా మెరిసిన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్

మేడ్చల్ దేశవ్యాప్తంగా మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ఎంపిక చేసిన ఉత్తమ పోలీస్ స్టేషన్లలో శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ 7వ స్థానాన్ని, తెలంగాణలో మొదటి స్థానాన్ని సాధించింది. పోలీస్ స్టేషన్ పనితీరు, రికార్డుల నిర్వహణ, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, ఫిర్యాదులకు సమయానుకూల పరిష్కారం చూపించడం వంటి అంశాలను మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ పరిగణనలోకి తీసుకుంది. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, గార్డెనింగ్, ఉత్తమ సీసీటీఎన్ఎస్ పని, సిబ్బంది నైపుణ్యం వంటి అంశాలు కూడా పరిశీలనలో ఉన్నాయి. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లను ఎంపిక చేసే ఈ ప్రక్రియలో, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్కు చెందిన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ రాష్ట్రంలో అగ్రస్థానాన్ని, దేశంలో ప్రతిష్టాత్మకమైన ఏడో ర్యాంకును సాధించడం విశేషం. ఈ సందర్భంగా మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఏడీసీపీ మేడ్చల్ పురుషోత్తం, శ్రీనాథ్ షామీర్పేట్ ఇన్స్పెక్టర్ ఏసీపీ పేట్ బషీరాబాద్ బాలగంగిరెడ్డి, శామీర్ పేట్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్తో పాటు సిబ్బందిని అభినందించారు.

# ఫుట్ బాల్ ప్రాక్టీస్ లో రేవంత్...



హైదరాబాద్, డిసెంబర్ 2, తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీతో జరగనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్ కోసం ఉప్పల్‌లో సీరియస్‌గా ప్రాక్టీస్ చేస్తున్నారు. డిసెంబర్ 13న ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే 'గోట్ కప్' ఫ్రెండ్లీ మ్యాచ్‌లో సీఎం తన జట్టుతో కలిసి మెస్సీ టీమ్‌తో పోటీపడనున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఫుట్ బాల్ అంటే చాలా ఇష్టం. గతంలో కూడా..ఆయన హెచ్ సీయూ స్టూడెంట్స్ తో కలిసి ఫుట్ బాల్ ఆడిన సందర్భాలు ఉన్నాయి. వివిధ మైదానాల్లో ఆటవిడుపుగా ఫుట్ బాల్ ఆడారు. ఇప్పుడు ఏకంగా మెస్సీతో కలిసి ఆడే అవకాశం రావడంతో మరింత చురుగ్గా ప్రాక్టీస్ చేస్తున్నారు. గోట్ ఇండియా టూర్' భాగంగా ఈ ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను నిర్వహిస్తున్నారు. మెస్సీ టీంతో తలపడే జట్టుకు ముఖ్యమంత్రి రేవంత్ కెప్టెన్సీ వహించే అవకాశం ఉంది. ప్రభుత్వ స్కూల్స్‌కు చెందిన ఫుట్ బాల్ ప్లేయర్లు రేవంత్ టీంలో ఆడనున్నారు. ఆర్ఆర్ 9 జెర్సీతో సీఎం బరిలోకి దిగనున్నారు. ఎంతో బిజీ ఉన్నప్పటికీ ఈ మ్యాచ్ కోసం సీఎం రేవంత్ ఫుట్‌బాల్ ప్రాక్టీస్ చేస్తున్నారు. ఫుట్‌బాల్ ప్రాక్టీస్ చేస్తున్న సీఎం రేవంత్ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అలాగే ఈ ఫోటోలను కాంగ్రెస్ శ్రేణులు, రేవంత్ అభిమానులు షేర్ చేస్తున్నారు.ఫుట్‌బాల్ ఇష్టపడే సీఎం రేవంత్ రెడ్డి, తన వర్క్ షెడ్యూల్‌లో రాత్రి సమయాల్లో కూడా ప్రాక్టీస్ చేస్తున్నారు. ఉప్పల్ స్టేడియంలో స్థానిక ఫుట్‌బాల్ ఆటగాళ్లతో కలిసి ముమ్మరంగా ప్రాక్టీస్ చేశారు. ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ 14 సంవత్సరాల తర్వాత ఇండియాను మళ్లీ సందర్శిస్తున్నాడు. ఊాయ ఇండియా టూర్ 2025 పేరిట డిసెంబర్ 13 నుంచి 15 వరకు నాలుగు నగరాల్లో ఈ టూర్ జరగనుంది. ఫుట్‌బాల్, సంగీతం, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫ్యాన్ మీటింగ్‌లతో కూడిన ఈ ఈవెంట్ బిజీగా సాగనుంది. మెస్సీ టూర్ డిసెంబర్ 13న కోల్‌కతాలో ప్రారంభమై, హైదరాబాద్, ముంబై, ఢిల్లీలో జరిగి ముగుస్తుంది. ఇది ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, కాన్సర్ట్‌లు, చారిటీ ఈవెంట్‌లు, మీట్-అండ్-గ్రీట్ సెషన్‌లతో కూడిన మల్టీ-సిటీ ఫెస్టివల్ వంటివి ఉంటాయి. టికెట్లు జొమాటో డిస్ట్రిక్ట్ యాప్ ద్వారా అందుబాటులో ఉన్నాయి. మెస్సీ డిసెంబర్ 12న కోల్‌కతాలో ల్యాండ్ అవుతాడు. 2011 తర్వాత మెస్సీ మొదటి ఇండియా సందర్శన. ఈ టూర్‌కు కారణం 2025 దుర్గా పూజల్లో కోల్‌కతాలో మెస్సీ స్టాచ్యూ ఏర్పాటు. ప్రమోటర్ సత్రద్రు దత్తా 8 నెలలు ప్రయత్నించి మెస్సీ, అతని తండ్రి జార్జ్‌తో సమావేశమై, ఫిబ్రవరి 2025లో ఫైనల్ ప్లాన్ ఆమోదించారు.

## గ్రామాల్లో మారుతున్న లెక్కలు

హైదరాబాద్, డిసెంబర్ 2, గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే మండల వ్యాప్తంగా రాజకీయాలు హాట్ హాట్ గా మారాయి. మండలంలో రెండో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. అయితే సర్పంచ్, వార్డ్ సభ్యులుగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న ఆశావహులు ఇప్పటికే రంగంలోకి దూకేశారు. గ్రామాలలో ఏ కోణంలో చూసిన రాజకీయ సమావేశాలు, చర్చలు, లెక్కలు, పంచాయతీ ఎన్నికల జోరు స్పష్టంగా కనిపిస్తున్నది.రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీ సపోర్టు దక్కించుకోవడం గెలుపునకు కీలకమని భావిస్తున్న ఆశావహులు బడా నాయకుల తలుపులు తడుతున్నారు. ఒక్కో పార్టీలో ఐదునుంచి ఆరుమంది. పోటీ పడుతుండడంతో స్థానిక నాయకులు సుక్క ముక్క ఏర్పాటు చేస్తూ అనుచరులను కాపాడుకునే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. ఎవరికి టికెట్ ఇవ్వాలి? ఎలా ఇవ్వాలనే సందిగ్ధంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఇద్దరూ పార్టీ క్యాడర్ దెబ్బతినకుండా అభ్యర్థిని ఎంపిక చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. అధికార పార్టీ నుండి టిక్కెట్ ఖరారు చేసే ప్రయత్నంలో ఉంది. కానీ పార్టీ కోసం కష్టపడ్డ వారికి టికెట్ అనే సీఎం మాటలే గ్రామాలలో చర్చ నీయంశనీగా మారాయి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన సాధ్యం కాకపోవడంతో పాత విధానానికే తిరిగింది. దీంతో పలు గ్రామాలలో రిజర్వేషన్లు తారు మారయ్యాయి. సామాజిక కార్యక్రమాల పేరుతో ఇప్పటికే లక్షలు ఖర్చు చేసిన రిజర్వేషన్ మారకపోవడంతో ఆశావహులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రిజర్వేషన్ ఏమవుతుందో అన్న ఉత్కంఠ నెలల పాటు కొనసాగి. చివరకు మారిపోవడంతో చాలామంది తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది.సర్పంచ్ ఓటర్ డ్రాఫ్ట్ సిద్ధం కావడంతో గ్రామాలలో ఎన్నికల చర్చలు భగ్గుమంటున్నాయి. ఎక్కడ ఏ ఫంక్షన్ జరిగిన ఆశావహుల హాజరు తప్పనిసరి. మాట్లాడితే గ్రామాభివృద్ధి, చేతులు కలిపితే మేమున్నాము అన్న సందేశం ఇదే ప్రస్తుతం స్థానిక రాజకీయాల దృశ్యం. ఎవరి బలంఎంత? అనుచరులు ఎంత? గ్రామంలో మద్దతు ఎలా? అన్నదానిపై రోజంతా లెక్కలు వేసుకుంటున్నారుదీర్ఘకాలంగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, ఇటీవల అధికార పార్టీలో చేరి శ్రమించిన నాయకులు ఇలా ఈ రెండు వర్గాల మధ్య పోటీ మండలంలో చెలరేగుతుంది. లోకల్ నాయకుల సపోర్ట్ కోసం ఎమ్మెల్యే చుట్టూ తిరుగుతూ ఆశావహులు నిత్యం క్యాంప్ చేస్తున్నారు. ఎమ్మెల్యే ఆశీస్సులు ఉంటే గెలుపు ఖాయం అన్న నమ్మకంతో ప్రతి అభ్యర్థి అండ కోసం పరుగులు పెడుతున్నారుఅధికారంలో లేకపోయినా బి ఆర్ ఎస్ పంచాయతీ ఎన్నికల యుద్ధరంగంలోకి దిగింది. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్వయంగా గ్రామాలలో పర్యటిస్తూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.

## బేకరీలో అగ్ని ప్రమాదం

నర్సీపట్నం మున్సిపాలిటీ శారదా నగర్ లో గల బేకరీలో మంగళవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు ఫైర్ సిబ్బంది కి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్టు సమాచారం..బేకరీ పూర్తిగా దగ్ధం కావడంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కన్నీళ్లు తెప్పిస్తున్న రైతు ఆత్మహత్య

ఖమ్మం, డిసెంబర్ 2,వ్యవసాయం చేస్తున్న రైతులకు ఎన్నో నష్టాలు వస్తున్నాయని, అతికష్టమ్మీద పంట పండిస్తే దానికి మద్దతు ధర రాదని ఆవేదన వ్యక్తం చేస్తూ కౌలు రైతు బానోతు వీరన్న ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రభుత్వమే రైతులను ఆదుకోవాలని, ఎక్కువ మద్దతు ధర ఇవ్వాలని, సబ్సిడీలు ఇచ్చి ఆదుకోవాలని.. తమకు ఆత్మహత్యలు తప్ప మరో మార్గం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ బానోతు వీరన్న సెల్ఫీ వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు. పురుగుల మందు తాగిన తరువాత తమ బాధను చెప్పుకుంటూ తీసిన సెల్ఫీ వీడియో వైరల్ అవుతోంది. రైతు ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు.ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో కౌలు రైతు బానోతు వీరన్న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం అన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. పురుగుల మందు తాగుతూ.. పండించిన పంటకు ధర రాక, అప్పులు తీర్చే దారిలేక చనిపోతున్నానని.. మద్దతు ధర కల్పించాలని వీరన్న తీసుకున్న సెల్ఫీ వీడియో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసాలకు నిదర్శనం అని విమర్శించారు.కౌలు రైతు వీరన్నది ఆత్మహత్య కాదు, ప్రభుత్వం చేసిన హత్య. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయని కారణంగా ఆర్థిక తోడ్పాటు లేక, అప్పులు భారమై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు కౌలు రైతులకు ఏడాదికి రూ. 15,000 రైతుభరోసా ఇస్తామని బాండ్లు రాసిచ్చి, ఓట్లు వేశాక రైతులను మోసం చేయడం దుర్మార్గం. పండించిన పంటను కొనే దిక్కులేక, మద్దతు ధర రాక, దళారుల దోపిడీకి రాష్ట్ర వ్యాప్తంగా రైతులు బలవుతున్నారు. సెల్ఫీ వీడియోలో రైతు వీరన్న చెప్పిన మాటలకైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి చలనం వస్తుందా?. ఇచ్చిన హామీ ప్రకారం కౌలు రైతులకు ఎప్పుడు రైతు భరోసా ఇస్తారు. ఇంకెంత మంది రైతులను బలి తీసుకుంటారు?' అని హరీష్ రావు ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటనలో కౌలు రైతు బానోతు వీరన్న కుటుంబాన్ని పరామర్శించాలని, ఆ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని విన్నవిస్తున్నాం. కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా కలిసి పోరాటం చేద్దాం. రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుంది. తెలంగాణలో మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే.. రైతులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని' హరీష్ రావు అన్నదాతలకు సూచించారు.

# నేడు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం




అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబరు 3వ తేదీన నిర్వహిస్తారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరంగా వికలాంగులు ఎదుగుదలను ప్రోత్సహించేలా ఈ దినోత్సవం ప్రయత్నిస్తుంది. వికలాంగుల సమస్యలను పరిష్కరించి వారికి ఆసరానిచ్చి, వారు గౌరవంగా జీవిస్తూ సాధారణ జనజీవనంలో భాగమై అన్ని హక్కులు పొందేలా చూడడంకోసం 1992లో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ఈ దినోత్సవం మొదలై,1998 నుండి ప్రతి సంవత్సరం వికాలాంగులకు సంబంధించిన ఒక అంశంతో అన్ని దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి. వికలాంగులకు సమాన అవకాశాలు, హక్కులు కలిపించి వారందరిని సమాజ అభివృద్ధిలో భాగం చేయాలనే లక్ష్యంతో 1976లో ఐక్యరాజ్య సమితి 1981 సంవత్సరాన్ని అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరం గా ప్రకటించింది. అలాగే 1983 నుండి 1992 వరకు ఐక్యరాజ్య సమితి వికలాంగుల దశాబ్దంగా ప్రకటించింది. ఈ దినోత్సవం రోజున ప్రపంచవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతాయి. కాలిబర్, వినికిడి యంత్రాలు, ట్రై సైకిళ్లు వంటివి బహుకరిస్తారు. వివిధ పాఠశాలలోని వికలాంగ విద్యార్థలకు పిల్లలకు ప్లేట్లు, టిఫిన్ బాక్సులు, వాటర్ బాటిళ్లు... భవిత కేంద్రంలోని చిన్నారులకు బిస్కెట్లు, క్రీడా సామగ్రిని అందజేస్తారు.వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందిస్తారు.

# ఔటర్ రింగు రోడ్డు వరకు సిటీనే...

హైదరాబాద్, డిసెంబర్ 2, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిని విస్తరించి, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను విలీనం చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ మేరకు నవంబర్ 25న జీహెచ్ఎంసీ జనరల్ బాడీ సమావేశంలోనూ ఈ అంశాన్ని టేబుల్ ఎజెండాగా పెట్టి ఆమోదించారు.

అయితే, కాగితంపై ఈ నిర్ణయం ఎంత అద్భుతంగా కనిపిస్తుందో.. ఆచరణలో దీని వెనుక అంతటి కఠినమైన సవాళ్లు ఉన్నాయన్నది పాలనా నిపుణుల మాట. అసలు ప్రభుత్వం ఎందుకు ఈ నిర్ణయం తీసుకుంది.. దీని వల్ల సామాన్యుడికి ఒరిగేదేంటి..? క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిక్కుముడులేంటి..? జీహెచ్ఎంసీని విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణ యం వినడానికి బాగానే ఉన్నా.. ఆచరణ లో మాత్రం అడుగడుగునా సవాళ్లు ఎదురుకానున్నాయి. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం కోటికి పైగా జనాభా ఉంది. విస్తరణ తర్వాత 2 కోట్లకు పెరగనుంది.అంటే రాష్ట్ర మొత్తం జనాభాలో దాదాపు సగం జీహెచ్ఎంసీ పరిధిలోనే ఉంటుంది. జీహెచ్ఎంసీ పరిధి ప్రస్తుతం 650 చదరపు కిలోమీటర్లు. విస్తరణ తర్వాత దాదాపు 2,735 చదరపు కిలోమీటర్ల వరకు ఉండనుంది. ప్రస్తుతం జీహెచ్ఎంసీ వార్షిక బడ్జె ట్ 8 వేల కోట్లు దాటగా.. విస్తరణ తర్వాత రూ.15 వేల కోట్లు దాటే అవకాశాలున్నా యి. విలీనం జరిగితే ప్రభుత్వం ముందుకు వచ్చే అత్యంత క్లిష్టమైన సమస్య సిబ్బంది కొరత. ప్రస్తుతం 650 చ.కి.మీ పరిధిలో ఉన్న జీహెచ్ఎంసీనే సిబ్బంది కొరతతో అల్లాడుతోందిపారిశుధ్య కార్మికులు, దోమల నివారణ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న సిబ్బందితోనే చెత్త సేకరణ, రోడ్ల నిర్వహణ కష్టంగా ఉంది. ఇప్పుడు అదనంగా 1400 చ.కి.మీ విస్తీర్ణం వచ్చి చేరితే.. ఈ సమస్యలను ఎలా పర్యవేక్షిస్తారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. కొత్తగా వేలసంఖ్యలో ఉద్యోగులను నియమించే ఆర్థిక స్తోమత ప్రభుత్వానికి ఉందా అన్నది ప్రశ్నార్థకమే. సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించినా, వారి జీతభత్యాలు తడిసి మోపెడవుతాయి.సిబ్బందిని పెంచకుండా విలీనం చేస్తే.. అటు నగరంలో నూ, ఇటు శివార్లలోనూ సేవలు పడకేసే ప్రమాదం ఉంది. శివారు ప్రాంతాల్లో ఇంకా చాలా చోట్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేదు. సెప్టిక్ ట్యాంకులపైనే ఆధారపడుతున్నారు. జీహెచ్ఎంసీలో కలిపాక వాటన్నిం టికీ డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వాలంటే వేల కోట్లు ఖర్చవుతుంది. అలాగే మంచినీటి సరఫరా కోసం జలమండలి తన నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించాలి.

ప్రస్తుతం ఉన్న పైప్‌లైన్లు శివా రు కాలనీల దాహార్తిని తీర్చలేకపోతున్నాయి.ప్రభుత్వం ప్రస్తుతం పన్నులు పెంచబోమని చెబుతున్నప్పటికీ.. ఏకీకృత పాలన వ చ్చాక పన్నుల ఏకీకరణ తప్పనిసరి అవుతుం ది. ప్రస్తుతం చిన్న మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను తక్కువగా ఉంది. జీహెచ్ఎంసీలో విలీనమైతే.. నగరంతో సమానంగా కాకపోయి నా, ప్రస్తుతం ఉన్నదాని కంటే కచ్చితంగా పన్నులు పెరుగుతాయి. చెత్త సేకరణ ఛార్జీ లు, నీటి బిల్లులు, నాలా పన్ను వంటివి అదనపు భారం కావచ్చు. ఇది మధ్యతరగతి ప్రజ లకు ఆందోళన కలిగించే అంశం. 2007లో అప్పటి ప్రభుత్వం 12 మున్సిపాలిటీలను కలిపి జీహెచ్ఎంసీని ఏర్పాటు చేసింది.అల్వాల్, ఉప్పల్, కాప్రా, మల్కాజ్‌గిరి, ఎల్బీనగర్, రాజేంద్రనగర్ వంటి ప్రాంతాలు నగ రంలో కలిశాయి. విలీనమై 17 ఏళ్లు గడిచినా .. మల్కాజ్‌గిరి, ఉప్పల్, కాప్రా వంటి ప్రాం తాల్లో నేటికీ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. చిన్నపాటి వర్షానికే రోడ్లు మునిగిపోతున్నాయి. అంటే, కేవలం విలీనం చేసినంత మాత్రాన అభివృద్ధి జరగదని తేటతెల్లమైంది. సరైన ప్రణాళిక, సరిపడా నిధులు లేకుండా విలీనం చేస్తే.. పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లు అవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని, ఈసారి పక్కా ప్రణాళికతో వెళ్తేనే ఫలితం ఉంటుందని వారు చెబుతున్నారు.విలీన నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి మాత్రం పెద్ద వరంగా మారనుంది. జీహెచ్ఎంసీ లిమిట్స్ అనే ట్యాగ్ పడితే చాలు.. భూముల రేట్లు అమాంతం పెరుగుతాయి. పెద్దఎత్తున వెంచర్లు, హైరైజ్ అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు వస్తాయి. బిల్డింగ్ పర్మిషన్లు సులభతరం అయితే ద్వారా నిర్మాణ రంగం ఊపందుకుంటుంది. రిజిస్ట్రేషన్లు, బిల్డింగ్ పర్మిషన్ల ద్వారా ఖజానాకు భారీగా ఆదాయం సమకూరుతుందిఅయితే, ఓఆర్ఆర్ లోపల ఇంకా వందలాది గ్రామాలు, వ్యవసాయ భూములు ఉన్నాయి.

విలీనంతో ఈ ప్రాంతాల్లో పట్టణీకరణ వేగవంత మై.. గ్రామీణ సంస్కృతి, వ్యవసాయం పూ ర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురై కాంక్రీట్ జంగిల్స్‌గా మారే ముప్పు లేకపోలేదు. హై డ్రా వంటి సంస్థలు ఉన్నా.. రియల్ మాఫియాను అడ్డుకోవడం సవాలే.జీహెచ్ఎంసీ విస్తరణ అనేది కాలగమనంలో జరగాల్సిన పరిణామమే. అంతర్జాతీ య నగరంగా ఎదగాలంటే ఇది అవసరం. కానీ, ఇది కేవలం సరిహద్దులు మార్చే ప్రక్రియగా మిగిలిపోకూడదు. సామాన్యుడికి మెరుగైన జీవన ప్రమాణాలు, నాణ్యమైన రోడ్లు, స్వచ్ఛమైన నీరు, కాలుష్యరహిత వా తావరణం అందించినప్పుడే ఈ మెగా సిటీ కల సాకారం అవుతుంది. లేదంటే, సమస్య ల చదరంగంలో హైదరాబాద్ మరో క్లిష్టమైన పరిస్థితిలో బందీ అవుతుంది. బ్రాండ్ హైదరాబాద్ ఇమేజ్ పెంచే క్రమంలో.. బస్తీవాసుల బతుకులు చిత్రవధ కాకుండా చూ డాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది.విలీనమవుతున్న 27 మున్సిపాలిటీల్లో ఆర్థికంగా భారీ వ్యత్యాసాలు ఉన్నాయి. ము న్సిపాలిటీలుగా మణికొండ, నార్సింగి, కొం పల్లి, బండ్లగూడ జాగీర్, తెల్లాపూర్ వంటివి రియల్ ఎస్టేట్ బూమ్‌తో కాసుల వర్షం కురిపిస్తున్నాయి. అక్కడ మౌలిక వసతులు కొం త మెరుగ్గా ఉన్నాయి.

పూర్ మున్సిపాలిటీలుగా జవహర్‌నగర్, దమ్మాయిగూడ, నాగా రం, తుక్కుగూడ, జల్‌పల్లి వంటి మున్సిపాలిటీలు ఆదాయం లేక, కనీస రోడ్లు, డ్రైనేజీ లేక సతమతమవుతున్నాయిఅయితే ధనవంతులైన మున్సిపాలిటీల నుంచి వచ్చే మి గులు ఆదాయాన్ని, పేద మున్సిపాలిటీల అభివృద్ధికి మళ్లించే అవకాశం ఉంది. దీనివల్ల సమతూకం వస్తుందని ప్రభుత్వం భావి స్తోంది. మణికొండ, నార్సింగి వాసులు తమ పన్నుల డబ్బు తమ ప్రాంత అభివృద్ధికి కా కుండా వేరే చోటికి మళ్లిస్తారేమోనని ఆందోళన చెందుతున్నారు. ఇది భవిష్యత్తులో స్థానికంగా అసంతృప్తికి దారితీయవచ్చు.భవిష్యత్ పరిపాలన ఎలా ఉండాలి?.. విలీనం విజయవంతం కావాలంటే ప్రభు త్వం ఈ కింది చర్యలు తప్పక తీసుకోవాలని పట్టణ ప్రణాళిక నిపుణులు సూచిస్తున్నా రు. మొత్తం నగరాన్ని ఒకే కమిషనర్ పాలించడం అసాధ్యం. ప్రస్తుతం ఉన్న 6 జోన్లను 10- నుంచి 12 జోన్లకు పెంచాలి. జోనల్ కమిషనర్లకు పూర్తి ఆర్థిక, పరిపాలన అధికారాలు ఇవ్వాలి. చిన్న చిన్న సమస్యలకు హెడ్ ఆఫీస్ చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదు.

విలీన ప్రాంతాల అభివృద్ధికి వచ్చే ఐదేళ్ల పాటు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. కేవలం అక్కడి పన్నుల ఆదాయంపైనే ఆధారపడకుండా.. ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో నిధులు ఇవ్వాలి.

యుద్ధ ప్రాతిపదికన ఖాళీలను భర్తీ చేయాలి. ప్రతి 500 ఇళ్లకు ఒక పారిశుధ్య కార్మికుడు ఉండేలా చూడాలి. ఓఆర్ఆర్ చుట్టూ ఉన్న గ్రోత్ కారిడార్లలో ప్రజా రవాణాను మెట్రో, బస్సులు విస్తరించాలి. లేదంటే ట్రాఫిక్ సమస్యలు నరకప్రాయంగా మారుతాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఈ భారీ నిర్ణయం వెనుక ప్రధానంగా మూడు బలమైన కారణాలు కనిపిస్తున్నాయి. సమగ్ర అభివృద్ధి ప్రస్తుతం కోర్ సిటీ పాత ఎంసీహెచ్ ఒకలా, విలీన ప్రాంతాలు మరోలా, శివారు మున్సిపాలిటీలు ఇంకోలా అభివృద్ధి చెందుతున్నాయిఒక రోడ్డు వేయాలన్నా, డ్రైనేజీ పైప్‌లైన్ వేయాలన్నా.. ఒక మున్సిపాలిటీ దాటగానే మరో మున్సిపాలిటీ అనుమతులు, నిధుల కొరత అడ్డంకిగా మారుతోంది. ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని ఒకే పాలనా గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా మాస్టర్ ప్లాన్‌ను ఏకతాటిపై అమలు చేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్‌ను మెగా సిటీగా ప్రాజెక్ట్ చేయాలంటే జనాభా, విస్తీర్ణం కీలకం2 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం, సుమారు 2 కోట్ల జనాభాతో కూడిన నగరం ఏర్పడితే.. ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ , జైకా వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి భారీ నిధులు, రుణాలు పొందడం సులభమవుతుంది. రాజకీయంగా చూస్తే.. శివారు ప్రాంతాల్లో ఉన్న వివిధ సమీకరణాలను ఒకే గొడుగు కిందకు తేవడం ద్వారా పాలనపై పట్టు సాధించవచ్చని, తద్వారా నియోజకవర్గాల పునర్విభజన లేదా వార్డుల పెంపు ద్వారా రాజకీయ ప్రయోజనాలు పొందవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.విలీన నిర్ణయం వెలువడగానే అధికారులు తెర వెనుక భారీ కసరత్తు ప్రారంభించారు. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు గత కోన్ని రోజులుగా వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. వారు ప్రధానంగా దృష్టి పెట్టిన అంశాలు ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో 150 వార్డులు ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన చూస్తే.. కొన్ని వార్డుల్లో లక్షల్లో జనం ఉంటే, మరికొన్నింటిలో వేలల్లోనే ఉన్నారు.ఈ అసమానతలను తొలగించి, కొత్తగా వచ్చే 27 మున్సిపాలిటీలను కలుపుకుని వార్డుల సంఖ్యను 250కు పెంచాలని అధికారులు ప్రణాళిక రచిస్తున్నారు.

ప్రస్తుతం ఒక సర్కిల్ రెండు, మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తరించి ఉంటోంది. దీనివల్ల పాలనాపరమైన ఇబ్బందులు వస్తున్నాయి. దీన్ని సవరించి.. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు సర్కిళ్లు ఉండేలా డీలిమిటేషన్ చేస్తున్నారు. ఇప్పటికే కాప్రా, బేగంపేట్ సర్కిళ్లలో ఈ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన 28 సర్కిళ్లలో పనులు జరుగుతున్నాయని సమాచారం.

## హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ -నేడు ఆయన వర్ధంతి



హాకీ వీరుడుగా, హాకీ మాంత్రికుడుగా ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేజర్ ధ్యాన్ చంద్ 29 ఆగస్టు 1905న ప్రయాగలో జన్మించారు. ఆయన జయంతి రోజుని జాతీయ క్రీడా దినంగా మనం జరుపుకుంటాం.1926 నుంచి 1948 వరకు 22 సంవత్సరాలలో ఆయన కెరీర్‌లో 400 అంతర్జాతీయ గోల్స్ కలిపి మొత్తం 1,000 గోల్స్ సాధించాడు. ధ్యాన్ చంద్ నాయకత్వంలో, భారత హాకీ జట్టు అనేక విజయాలు సాధించింది.ఆయన 1928, 1932, 1936లో భారతదేశానికి 3 ఒలింపిక్ బంగారు పతకాలు సాధించంలో ముఖ్య పాత్ర పోషించాడు. మూడు సార్లు వరుసగా ఒలింపిక్ బంగారు పతకాన్ని గెలుచుకొని తన పేరు చరిత్ర పుటలలో ఎక్కించుకున్నారు. తన క్రీడా పాటవం ద్వారా ప్రపంచదేశాలలో భారత విజయ పతాకాన్ని రెపరెపలాడించినధ్యాన్ చంద్ జీవిత విశేషాలను కొన్నింటినిగుర్తుచేసుకుందాం.1. 1928లో అంస్టర్డామ్, 1932 లాస్ ఏంజిల్స్, 1936 బీర్లిన్ లలోజరిగిన ఒలంపిక్ క్రీడలలో ధ్యాన్ చంద్ నాయకత్వంలోని హాకీజట్టుస్వర్ణపతకాలను సాధించింది. ఈ క్రీడలలో జరిగిన మొత్తం 48 మ్యాచ్ లనూ భారత హాకీ జట్టుగెలుపొందడం విశేషం. భారత హాకీజట్టుకి ప్రపంచంలో 20 ఏళ్ళ పాటుఎదురే లేకపోయింది. భారత్ తో తలబడిన అన్ని మ్యాచ్లలోనూ అమెరికా అతి ఘోరంగా పరాజయం పాలయ్యింది. ఇదిజీర్ణించుకోలేని అమెరికా కొన్నేళ్ళ పాటు దేశంలో హాకీనినిషేధించింది. ఇంతకన్నా అద్భుత విజయం ప్రపంచంక్రీడారంగంలో ఇంకేముంటుంది?. జర్మన్ తో జరిగిన ఒక మ్యాచ్ లో జర్మన్ గోల్ కీపర్ధ్యాన్ చంద్ ని బాగా గాయపరిచాడు. ఇందుకు తగినవిధంగా బదులు తీర్చుకోవాలని ధ్యాన్ చంద్ తనజట్టుకి సూచించేడు. అంతే .. ప్రతిసారీ బంతిని భారతజట్టు గోల్ దాకా తీసుకువెళ్ళి గోల్ చెయ్యకుండావదిలేసింది. భారత క్రీడాకారులు ఇలా చెయ్యడంతో జర్మన్ క్రీడాకారులకు, జర్మన్ ప్రేక్షకులకు తలకొట్టేసినట్లయ్యింది. జర్మన్ నియంత హిట్లర్ ఆ ఆటను ప్రత్యక్షంగా తిలకిస్తున్నాడు. హిట్లర్ సాక్షిగా జర్మన్ ఆటగాళ్ళను సవాలు చేయడం అక్కడున్నవారందరినీ ఆశ్చర్యపరిచింది. ధ్యాన్ చంద్ చూపిన తెగువ హిట్లర్ ని ఆకర్షించింది. ధ్యాన్ చంద్ కి జర్మన్ నియంత హిట్లర్ వీరాభిమాని. తనదేశం తరపున ఆడమనీ, జర్మన్ పౌరసత్వం ఇస్తాననీ, కోరినంత ధనం ఇస్తాననీ, తన సైన్యంలో పెద్దహోదా ఇస్తాననీ హిట్లర్ ధ్యాన్ చంద్ ని ఆహ్వానించాడు. కానీధ్యాన్ చంద్ తాన దేశం కోసమే గాని డబ్బు కోసం ఆడటంలేదనీ చెప్పి హిట్లర్ ఆహ్వానాన్ని తిరస్కరించాడు. మనదేశానికి స్వాతంత్ర్యం రాక ముందే భారతజయకేతనాన్ని దేశం వెలుపల (జర్మనీలో) ఎగురవేసిన ఏకైక భారతీయుడు ధ్యాన్ చంద్. మన దేశాన్ని పరిపాలిస్తున్న బ్రిటిష్ వారు మన పతాకాన్ని ఇతర దేశాలకు తీసుకెళ్ళనిచ్చేవారు కాదు. కానీ ధ్యాన్ చంద్ ఎవరు గుర్తించకుండా తన నైట్ డ్రెస్ లో జెండాని దాచి జర్మనీలో ఎగురవేయడానికి తీసుకెళ్ళాడు. ఇందుకు ఎంతో ధైర్యం కావాలి. జర్మనీలో భారత పతాకాన్ని ఎగురవేయడంపై ఆగ్రహించిన బ్రిటిష్ ప్రభుత్వం ధ్యాన్ చంద్ ని అరెస్టుచెయ్యాలని ప్రకటించింది. అయితే జర్మనీలో ధ్యాన్చంద్ అరెస్ట్ కాబడకుండా హిట్లర్ జాగ్రత్తలు తీసుకున్నాడు. క్రీడారంగంలో భారతదేశానికి అంతర్జాతీయంగా ఖ్యాతినార్జించి పెట్టిన ధ్యాన్ చంద్ తన చివరి రోజులలోఎటువంటి గుర్తింపు లేకుండా కడు దుర్భరజీవితాన్ని గడిపేడు. పొట్ట నింపుకోవడానికి కూడా సరిపడ డబ్బుల్లేని పేదరికంలో జీవించేడు. అటువంటిసమయంలో తమ దేశాలలోని హాకీ జట్టులకు శిక్షణనివ్వమంటూ అమెరికా, జర్మనీలు ధ్యాన్ చంద్ ని ఆహ్వానించేయి. పరాయి దేశాలకు శిక్షణనివ్వడం ద్వారా భవిష్యత్తులో భారత క్రీడాకారులకు విజయాలను దూరం చెయ్యలేనని చెప్తూ ధ్యాన్ చంద్ ఆ ఆహ్వానాలను త్రోసిపుచ్చేడు. ఇటువంటి గొప్పదేశభక్తుడిని స్వతంత్ర భారత ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోవడం విచారకరం. చివరి రోజులలో ఇండియన్ ఆర్మీ అతనిని ఆదుకుంది. ఒకసారి అహ్మదాబాదులో జరిగిన హాకీ మ్యాచ్ చూడటానికి ధ్యాన్ చంద్ వెళ్తే అతనిని గుర్తించకపోవడం వల్ల స్టేడియం లోనికి వెళ్ళనివ్వలేదు. అదే స్టేడియంలో ఆమ్యాచ్ ని జవహర్లాల్ నెహ్రూ తిలకిస్తూన్నాడు. మన దేశంలో ఏమాత్రం గుర్తింపుకు నోచుకోని ధ్యాన్చాంద్ ని స్వాతంత్ర్యానికి పూర్వమే ఏభైకి పైగా దేశాలు 400కి పైగా అవార్డులతో సత్కరించాయి. 1979 డిసెంబర్ 3 న ధ్యాన్ చాంద్ స్వర్గస్తులయ్యారు.

### వైన్ షాపు వద్దని మహిళల ఆందోళన
### మద్దతు పలికిన బీజేపీ నేతలు

ఖమ్మం.... నగరంలోని 3 టౌన్ బొక్కలగడ్డ ప్రాంతంలో వైన్ షాప్ ముందు బిజెపి ఆధ్వర్యంలో స్థానిక మహిళలు ఆందోళనకు దిగారు. మహిళల ఆందోళనకు బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు మద్దతు తెలిపారు. వైన్ షాప్ వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను వాసుదేవరావుకు స్థానిక మహిళలు వివరించారు. వైన్ షాప్ ఉండటం వల్ల కనీసం రోడ్డు పై నడిచే పరిస్థితి లేదని మహిళలు వాపోయారు. వైన్ షాపు వల్ల తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజాప్రతినిధులకు, అధికారులకు దృష్టికి తీసుకువెళ్లామని స్థానిక మహిళలు తెలిపారు. సర్దు చెప్పేందుకు వచ్చిన పోలీసులకు సమస్యను వివరించారు. వైన్ షాపును ఇక్కడ తరలిస్తామని లిఖితపూర్వకమైన హామీ ఇప్పించాలని విజ్ఞప్తి చేసారు. తక్షణమే బొక్కలు గడ్డ ప్రాంతంలో ఉన్న వైన్ షాప్ ను తరలించాలని డిమాండ్ చేసారుర. ఈ నేధ్యంలో ఆందోళన చేస్తున్న బిజెపి నాయకులు,స్థానికులకు, పోలీసులకు మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది.

## వేరు వేరు ఘటనల్లో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య






మేడ్చల్ బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రగతి నగర్ లో ఉరేసుకుని విద్యార్థి మంజునాథ్(18) ఆత్మహత్య చేసుకొన్నాడు. ప్రగతి జూనియర్ కళాశాల లో ఇంట్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మంజునాథ్ తన నివాసం లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ఆసుపత్రి కి తరలించి దర్యాప్తు చేస్తున్నరు.

మరో ఘటనలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని కాలేజీలో ఆత్మహత్య చేసుకుంది. బాచుపల్లి శ్రీ చైతన్య ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని వర్షిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది . మహబూబ్నగర్ జిల్లా మక్తల్ కు చెందిన వర్షిత (16) ఉరివేసుకుని ఆత్మహత్య కు పాల్పడింది.. హాస్టల్ నిర్వాహకుల సమాచారం తో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు..వర్షిత మృతదేహాన్ని ఆసుపత్రి కి తరలించారు.

## హైదరాబాద్ చేరుకున్న మదీనా ఘటన క్షతగాత్రుడు షోయబ్




శంషాబాద్ షోయబ్ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో జరిగిన విషాదకరమైన బస్సు ప్రమాదంలో 46 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయిన షోయబ్ ఈరోజు హైదరాబాద్కు తిరిగి వచ్చి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నాడు. ప్రయాణం జరిగిన ఐదు నిమిషాల వ్యవధిలోనే ప్రమాదం జరిగిందని, ప్రమాదానికి గురైన వాహనం పెట్రోల్ లేదా డీజిల్ ట్యాంకర్ కాదా అనేది ఇంకా స్పష్టంగా తెలియదని ఆయన పేర్కొన్నారు. క్లిష్ట సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన మద్దతు మరియు సహాయానికి షోయబ్ కృతజ్ఞతలు తెలిపాడు.

## వచ్చే మార్చి 1 న కిమ్స్ ప్రాంగణంలో 3వ ప్రపంచ తెలుగు మహా సభలు

అమలాపురం వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 28, మార్చి 1 వ తేదీలలో అంబేద్క ర్ కోనసీమ జిల్లా అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో 3వ ప్రపంచ తెలుగు మహా సభలు నిర్వహిస్తున్నట్లు చైతన్య విద్యా సంస్థల ఛైర్మన్ చైతన్య రాజు తెలిపారు.అమలాపురం కిమ్స్ వైద్య కళాశాలలో జరిగిన కార్యక్ర మంలో తెలుగు మహాసభల పోస్టర్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, ఎమ్మెల్యే అయితాబ త్తుల ఆనందరావు ఆవిష్కరించా రు.ఈ సందర్భంగా ఛైర్మన్ చైతన్య రాజు మాట్లాడుతూ తెలుగు మహా సభలకు తొలి రోజున రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, రెండవ రోజున ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ హాజరవుతారని తెలిపారు.పలువురు కేంద్ర మంత్రు లు, రాష్ట్రాల గవర్నర్ లు, ప్రముఖ సాహితీ వేత్తలు, కవులు కళాకారు లు తెలుగు పండుగలో పాల్గొంటా రని పేర్కొన్నారు.తెలుగు భాష, సాహిత్య సంస్కృతుల సమ్మేళనమే ప్రపంచ తెలుగు మహాసభ ల ఉద్దేశమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు భాషాభిమానులను ఏకం చేసే అద్భుత వేదిక తెలుగు మహా సభలని ఈ వేడుకలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని చైతన్య రాజు కోరారు.అయిదు వేదికలపై వివిధ రంగాలలో నిష్ణాతు లైన సుమారు 1600 మంది ప్రము ఖులను సత్కరించడం జరుగుతుందన్నారు. పలువురు తెలుగు ప్రముఖులను అవార్డులతో సత్కరించడం జరుగుతుందని చైతన్య రాజు తెలిపారు.

తెలుగు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ రావు, బొమ్మి ఇజ్రాయిల్, కిమ్స్ ఛైర్మన్ చైతన్య రాజు, అమలాపురం పట్టణ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశపు మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్-నేడు ఆయన జయంతి




డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ భారతదేశపు మొట్టమొదటి రాష్ట్రపతి. అతడు 1950 నుండి 1962 వరకు రాష్ట్రపతి బాధ్యతలను నిర్వహించాడు. ప్రజలు ఇతనిని ప్రేమగా, గౌరవంగా 'బాబూ' అని పిలిచేవారు. అతడు భారతీయ రాజకీయ నాయకునిగా భారత జాతీయ కాంగ్రెస్ లో భారత స్వాంతంత్ర్యోద్యమ కాలంలో చేరాడు. అతడు బీహార్ లో ప్రముఖ నాయకునిగా ఎదిగాడు. మహాత్మాగాంధీ మద్దతుదారునిగా అతడు 1931 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం, 1941లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడు. 1946 ఎన్నికల తరువాత అతడు ఆహారం, వ్యవసాయం శాఖకు భారత ప్రభుత్వంలో మంత్రిగా వ్యవహరించాడు. అతడు భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి. 1948 నుండి 1950 వరకు భారత రాజ్యాంగ ముసాయిదా తయారీ కోసం ఏర్పరచబడిన సంఘానికి అధ్యక్షత వహించాడు. 1950లో భారతదేశం గణతంత్ర రాజ్యంగా అవతరించిన తరువాత అతడు రాగ్యాంగ పరిషత్తు ద్వారా మొదటి రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డాడు. 1951 సార్వత్రిక ఎన్నికల తరువాత అతడు మొదటి భారత పార్లమెంటు ఎలక్టోరల్ కాలేజ్ ద్వారా రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డాడు. ఒక రాష్ట్రపతిగా అతడు పక్షపాత ధోరణి లేకుండా, ఉన్నత పదవులలో ఉన్నవారు స్వతంత్రంగా వ్యవహరించేందుకుగాను కాంగ్రెస్ పార్టీ రాజకీయాల నుండి వైదొలగి కొత్త సంప్రదాయాన్ని నెలకొల్పాడు. ఈ పదవి అలంకారప్రాయ మైనదైనప్పటికీ అతడు భారతదేశంలో విద్యాభివృద్ధిని ప్రోత్సహించేందుకు గాను అప్పటి ప్రధానమంత్రి జవాహర్ లాల్ నెహ్రూ కు వివిధ సందర్భాలలో సలహాలనిచ్చేవాడు. 1957లో అతడు రెండవసారి రాష్ట్రపతిగా ఎన్నికై, రెండు సార్లు భారత రాష్ట్రపతి పదవినలంకరించిన ఏకైక వ్యక్తిగా చరిత్రలో నిలిచాడు. రాజేంద్ర ప్రసాద్ బీహార్ రాష్ట్రంలో శివాన్ జిల్లాలోని జెర్దాయ్ గ్రామంలో 1884లో డిసెంబరు 3 న జన్మించాడు. అతని తండ్రి మహదేవ్ సహాయ్ సంస్కృతం, పర్శియను భాషలలో పండితుడు. తల్లి కమలేశ్వరీ దేవి ఎప్పుడూ రామాయణం నుండి కథలు వివరించేది. ఐదవ ఏటనే పర్షియన్ భాష, హిందీ భాష , అంకగణితం ను నేర్చుకోవడానికి ఒక మౌల్వీ దగ్గరకు పంపించబడ్డాడు. తరువాత ఛాప్రా ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం చేసాడు. 12 సంవత్సరాల వయసులోనే రాజ్‌వంశీ దేవిని వివాహం చేసుకున్నాడు. అటు తరువాత విద్యకై పాట్నాలో తన అన్న మహేంద్ర ప్రసాద్ వద్ద ఉంటూ ఆర్.కె.ఘోష్ పాఠశాలలో చదువుకున్నాడు. మరల ఛాప్రా ప్రభుత్వ పాఠశాలలో చేరి కలకత్తా విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడై నెలకు రూ.30 ఉపకారవేతనం పొందాడు. 1902లో అతడు కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలో చేరాడు. మొదట్లో సైన్సు విద్యార్థి. 1904లో కలకత్తా విశ్వవిద్యాలయం నుండి ఎఫ్.ఎ ఉత్తీర్ణుడయ్యాడు. అక్కడే 1905లో మొదటి స్థానంలో గ్రాడ్యుయేషన్ చేసాడు. అతని అధ్యాపకులలో జగదీష్ చంద్రబోసు, ప్రఫుల్ల చంద్ర రాయ్ మొదలగువారు ఉన్నారు. అతడి మేథాశక్తికి ఒక ఎక్జామినర్ ప్రభావితుడై అతడి పరీక్షా జవాబు పత్రంపై "పరీక్షకుని కంటే పరీక్షితుడు గొప్పవాడు" అనే వ్యాఖ్య రాసాడు. అతడు ఉపాధ్యాయునిగా అనేక విద్యాసంస్థలలో పనిచేసాడు. ఆర్థిక శాస్త్రంలో ఎం.ఎ పూర్తి చేసిన తరువాత అతడు బీహార్ లోని ముజఫర్‌పూర్ లాంగట్ సింగ్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకునిగా చేరాడు. తరువాత ఆ సంస్థకు ప్రధానాచార్యునిగా తన సేవలనందించాడు. తరువాత 1909లో కలకత్తాలోని రిప్పన్ కళాశాలలో న్యాయవాద విద్యను అభ్యసించడానికి గాను ఉద్యోగాన్ని వదిలి వెళ్ళాడు. అతడు ఆ కళాశాలలో న్యాయవాద విద్యను అభ్యసించే సమయంలో కలకత్తా సిటీ కళాశాలలో ఆర్థికశాస్త్ర అధ్యాపకునిగా పనిచేసాడు. 1915 లో "మాస్టర్ ఆఫ్ లా" పరీక్షలకు హాజరై ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడై బంగారు పతకాన్ని పొందాడు. 1937లో అలహాబాదు విశ్వవిద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీని పొందాడు. 1911 లో కాంగ్రేసులో చేరాడు. కానీ అతని కుటుంబ పరిస్థితి ఏమంత బాగాలేదు. కుటుంబం తన సహాయానికై ఎదురు చూస్తున్న తరుణంలో, స్వాతంత్ర్య సమరంలో పాల్గొనేందుకు అన్నగారిని అనుమతి అడిగాడు. అతడు అందుకు ఒప్పుకోక పోవటం వలన 1916 లో, బీహార్, ఒడిషా రాష్ట్రాల హైకోర్టులలో చేరాడు. తరువాత 1917లో అతడు పాట్నా విశ్వవిద్యాలయంలోని సెనేట్, సిండికేట్ లో మొదటి సభ్యునిగా నియమింపబడ్డాడు. బీహార్ లో సిల్క్-టౌన్ గా ప్రసిద్ధిగాంచిన భగల్‌పూర్ లో న్యాయవాద పాక్టీసును చేపట్టాడు. ఏదైనా విచారణ జరుగుతున్నప్పుడు, తన వాదనకు వ్యతిరేకంగా ఎవరైనా ఉదాహరణలు చూపలేకపోయినప్పుడు, న్యాయమూర్తులు రాజేంద్ర ప్రసాదునే ఉదాహరణ ఇవ్వమని అడిగేవారు. న్యాయవాదిగా జీవితాన్ని ప్రారంభించిన అనతికాలంలోనే స్వాతంత్ర్య పోరాటంవైపు ఆకర్షితుడయ్యాడు. రాజేంద్రప్రసాద్ 1906లో మొదటి సారి కలకత్తాలో నిర్వహించబడిన భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశాల ద్వారా సంబంధాన్ని పెంచుకున్నాడు. ఆ సమయంలో అతడు కలకత్తాలో విద్యాభ్యాసం చేస్తూ ఆ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకునిగా చేరాడు. 2011లో రెండవసారి వార్షిక సమావేశాలు జరుగుతున్న సమయంలో అతడు భారత జాతీయ కాంగ్రెస్ లో చేరాడు. 1916 లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో మహాత్మా గాంధీని కలిసాడు. చంపారన్ లో జరగనున్న నిజ నిర్ధారన కమిటీలోనికి తనతో పాటు స్వచ్ఛంద కార్యకర్తగా రావాలని మహాత్మా గాంధీ అతనిని కోరాడు. మహాత్మా గాంధీ అంకితభావం, విశ్వాసం, ధైర్యాలను చూసి చలించిపోయాడు. 1918 లో 'సర్చ్ లైట్'అనే ఆంగ్ల పత్రికను, ఆ తర్వాత 'దేశ్' అనే హిందీ పత్రికను నడిపాడు. 1920లో భారత జాతీయ కాంగ్రెస్ ద్వారా నిర్వహించబడిన సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నాడు. అతడు తన లాభదాయకమైన న్యాయవాద వృత్తిని, అలాగే విశ్వవిద్యాలయంలోని అధ్యాపక వృత్తి విధులను తప్పుకున్నాడు. పాశ్చాత్య విద్యా సంస్థల స్థాపనకు గాంధీజీ బహిష్కరణకు పిలుపునిచ్చినందున ప్రసాద్ అతని కుమారుడు మృత్యుంజయ ప్రసాద్ ను పాఠశాలనుండి మానివేయించి, భారతీయ సాంప్రదాయ విధానాలలో విద్యాభ్యాసం అందిస్తున్న బీహార్ విద్యాపీఠ్ లో చేర్పించాడు. ఈ విద్యాపీఠాన్ని1921లో తన మిత్రబృందంతో కలిసి స్థాపించి భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా నడిపాడు. .1921లో మహాత్మా గాంధీతో ఒకమారు సమావేశం తరువాత, విశ్వవిద్యాలయంలో తన సెనేటర్ పదవికి రాజీనామా చేశాడు. రాజేంద్రప్రసాద్ 1934 అక్టోబరులో బొంబాయిలో జరిగిన అఖిల భారత కాంగ్రెసు మహాసభలకు అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు. అలాగే 1939లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాజీనామా చేసిన తరువాత, 1947లో ఇంకోసారి, మొత్తం మూడుసార్లు ఆ పదవిని చేపట్టాడు. 1942 ఆగస్టు 8 న క్విట్ ఇండియా తీర్మానాన్ని కాంగ్రెస్ బొంబాయిలో ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా అనేక మంది స్వాతంత్ర్యోద్యమ కారులు అరెస్టు చేయబడ్డారు. అతనిని పాట్నాలోని సదాఖత్ ఆశ్రమం వద్ద అరెస్టు చేసి, బాంకిపూర్ కేంద్ర కారాగానికి తరలించారు. దాదాపు మూడు సంవత్సరాల పాటు జైలు శిక్ష తర్వాత, 1945, జూన్ 15 న విడిచిపెట్టారు. 1946 సెప్టెంబరు 2 న ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం జవాహర్ లాల్ నెహ్రూ నాయకత్వంలో 12 మంది మంత్రులను ఎంపిక చేసింది. అందులో రాజేంద్ర ప్రసాద్ ఆహారం, వ్యవసాయ శాఖకు మంత్రిగా పనిచేసాడు. తరువాత 1946 డిసెంబరు 11 న రాజ్యాంగ సభకు అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు. తరువాత జె.బి.కృపాలానీ కాంగ్రెస్ అధ్యక్షునిగా రాజీనామా చేసిన తరువాత 1947 నవంబరు 17 న కాంగ్రెస్ అధ్యక్షునిగా భాద్యతలు స్వీకరించాడు. భారత స్వాతంత్ర్యం వచ్చిన రెండున్నర సంవత్సరాల తరువాత 1950 జనవరి 26 న స్వతంత్ర భారత రాజ్యాంగం ఆమోదించబడింది. రాజేంద్ర ప్రసాదును మొదటి రాష్ట్రపతిగా ఎన్నుకున్నారు. అనుకోకుండా భారత గణతంత్ర దినోత్సావానికి ఒక రోజు ముందు 1950 జనవరి 25 నాటి రాత్రి అతని సోదరి భగవతి దేవి ప్రసాద్ మరణించింది. అతడు దహన సంస్కారాలకు ఏర్పాట్లు చేసాడు కానీ రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు పెరేడ్ గ్రౌండ్ లో పూర్తిచేసిన తరువాత మాత్రమే పూర్తిచేసాడు. భారతదేశానికి అధ్యక్షునిగా రాజ్యాంగం ప్రకారం భాద్యతలు నిర్వర్తిస్తున్న వ్యక్తిగా ఏ రాజకీయ పార్టీకి చెందకుండా స్వతంత్రుడిగా వ్యవహరించాడు. అతడు ప్రపంచవ్యాప్తంగా భారత అంబాసిడరుగా విదేశీ దేశాలతో దౌత్య సంబంధాలు పెంపొందించడం కోసం పర్యటనలు చేసాడు. అతడు రెండవసారి వరుసగా 1952, 1957 లలో తిరిగి ఎన్నుకోబడ్డాడు. ఈ విధంగా ఎంపిక కాబడ్డ మొదటి రాష్ట్రపతిగా చరిత్రలో స్థానం సంపాదించాడు.

# పార్కర్ పరిశ్రమలో కార్మికుడు మృతి బంధువుల అందోళన



సంగారెడ్డి పటాన్ చెరు పారిశ్రామిక వాడలోని పార్కర్ పరిశ్రమలో కార్మికుడు మృతి చెందాడు. మృతుడు పెద్దకంజర్ల గ్రామానికి చెందిన కుమ్మరి కుమార్ (48). ఉదయం షిఫ్ట్ డ్యూటీకి వచ్చి కంపెనీలోనే అపస్మారక స్థితిలోకి వెల్లిన కార్మికున్ని, పరిశ్రమ యాజమాన్యం హుటా హుటిన హాస్పిటల్ తరలించగ అప్పటికే మృతి చెందినట్లుగా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ధృవీకరించారు. మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని పరిశ్రమ గేటు ముందు బంధువులు, గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు. విధులకు వచ్చే కార్మికులను లోపలికి వెళ్లనివ్వకుండా గేటు వద్ద బంధువులు, గ్రామస్తులు నిలబడ్డారు. పోలీసులు ఎటువంటి గొడవలు జరగకుండా ఘటనా స్థలికి వచ్చారు.

# అపోలోలో ఘనంగా ఫిజియోథెరపీ గ్రాడ్యుయేషన్ డే



చిత్తూరు, డిసెంబర్ 02: అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఎఐఎంఎస్ఆర్) పరిధిలోని కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ నిర్వహించిన 2020 బ్యాచ్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. విద్యా ప్రమాణాల్లో నూతనోత్సాహాన్ని నెలకొల్పుతూ, వరుసగా వంద శాతం ఫలితాలు సాధిస్తూ, మెరుగైన ప్లేస్‌మెంట్‌లు అందిస్తూ ప్రత్యేక గుర్తింపు సంపాదించిన ఈ కళాశాల నుంచి మరో బ్యాచ్ విజయవంతంగా పట్టాలు అందుకోవడంతో, మొత్తం క్యాంపస్ ఆనందోత్సాహాలతో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ "ఫిజియోథెరపీ పుట్టుక నుంచి జీవనాంతం వరకు ప్రతి దశలో కీలక పాత్ర పోషించే గొప్ప వైద్య రంగం. ప్రపంచవ్యాప్తంగా ఫిజియోథెరపిస్ట్‌లకు అవకాశాలు విస్తృతంగా పెరుగుతున్నాయి. డిగ్రీతో ఆగిపోకుండా స్పెషలైజేషన్లలో ముందుకు సాగుతూ తల్లిదండ్రులు?సంస్థ పేరు, గౌరవం నిలబెట్టాలి" అని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి. కిరణ్ మాట్లాడుతూ "ఫిజియోథెరపీ మనిషి జీవితంలోని ప్రతి దశకు అవసరమైన వైద్యసేవ. విద్యార్థులు తమ జ్ఞానం, నైపుణ్యాన్ని సేవాభావంతో సమాజానికి అందించాలి" అని కోరారు. ఈ ఏడాది విద్యార్థులంతా తమ ఇంటర్న్‌షిప్‌లను విజయవంతంగా పూర్తి చేసి గ్రాడ్యుయేషన్‌కు అర్హులయ్యారని, ఇప్పటి వరకు మూడు బ్యాచ్‌లు వరుసగా వంద శాతం ఫలితాలు సాధించడం ఈ కళాశాల ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి చేర్చిందని పేర్కొన్నారు. ప్లేస్‌మెంట్లలోనూ కాలేజ్ నిరంతర పురోగతి కొనసాగిస్తోంది. ఈ సంవత్సరం పలువురు విద్యార్థులు అపోలో ఆసుపత్రులలోనే నియామకాలు పొందగా, మరికొందరు ఇతర ప్రముఖ వైద్య సంస్థల్లో ఉద్యోగాలు సాధించారని డా. కిరణ్ తెలిపారు. కార్యక్రమంలో ఎఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ అల్‌ఫ్రెడ్ జె. ఆగస్టిన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ కె. భాస్కర్‌రెడ్డి పాల్గొని గ్రాడ్యుయేట్లను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# ఎయిమ్సర్‌లో బోధనా నైపుణ్యాల శిక్షణ ప్రారంభం




చిత్తూరు, డిసెంబర్ 2: అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఎఐఎంఎస్ఆర్), మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ (ఎంఈయూ) ఆధ్వర్యంలో మూడు రోజుల బేసిక్ కోర్స్ ఇన్ మెడికల్ ఎడ్యుకేషన్ (బిసిఎంఈ) కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్‌ల్ఫ్రెడ్ జె. అగస్టిన్ మాట్లాడుతూ "మా సంస్థలో ఇది వరుసగా 5వ బిసిఎంఈ కార్యక్రమం. నాణ్యమైన వైద్య విద్యకు సమర్థవంతమైన బోధనా నైపుణ్యాలు అత్యంత కీలకం. ప్రస్తుత మెడికల్ కరికులం ఇంప్లిమెంటేషన్, బోధనా విధానాల మెరుగుదల, విద్యార్థులలో కాన్సెప్ట్ క్లారిటీ పెంపు ఇవన్నీ బిసిఎంఈ ద్వారా బలోపేతం అవుతాయి. ప్రతి మెడికల్ టీచర్ తప్పనిసరిగా ఈ ప్రోగ్రామ్‌ను సద్వినియోగం చేసుకోవాలి" అని తెలిపారు. కార్యక్రమానికి నోడల్ సెంటర్ వేలూరు సిఎంసి నుండి అబ్జర్వర్‌గా విచ్చేసిన ప్రొఫెసర్ డా. రమ్య మాట్లాడుతూ "ప్రస్తుత బోధన విధానాల్లో ఎన్నో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ప్రతి టీచర్‌కు బోధనా శైలిలో తేడాలు ఉన్నా, విద్యార్థుల అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంపొందించడంలో బిసిఎంఈ ఎంతో ఉపయోగపడుతుంది. అకడమిక్ రీసర్చ్, కెరీర్ అభివృద్ధి కోసం ఈ కోర్సు అమూల్యమైనది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యారామకృష్ణన్, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, ఎంఈయూ సభ్యులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఇంటరాక్టివ్ సెషన్స్, వర్క్‌షాపులు, గ్రూప్ యాక్టివిటీలతో శిక్షణ పొందనున్నారు.

# పెంచలయ్య హత్యకు నిరసనగా నెల్లూరు బంద్

నెల్లూరు ఇటీవల నెల్లూరు నగరం కల్లూరు పల్లి హౌసింగ్ బోర్డు ఆర్ టీడీ ఆ కాలని లో కమ్యూనిస్ట్ యువకుడు,సామాజివేత్త పెంచలయ్య అనే యువకుడిని గంజాయి మాఫియా అరవ కామాక్షి ఆమె బ్యాచ్ అత్యంత కిరాతకంగా నరికి చంపిన సంగతి తెలిసిందే,దీనికి వ్యతిరేకంగా కమ్యూనిస్ట్ పార్టీ మంగళవారం నెల్లూరు జిల్లా బంద్ కు పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా నెల్లూరు నగరం తో పాటు జిల్లా వ్యాప్తంగా కమ్యూనిస్ట్ లు రోడ్లపైకి వచ్చి తమ నిరసన ను తెలియ చేస్తున్నారు...నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద పెద్ద సంఖ్యలో చేరిన కమ్యూనిస్ట్ లు గంజాయి మాఫియాను అరికట్టాలి పెంచలయ్య ను హత్యచేసిన వారిని కఠినంగా శిక్షించాలి అనే నినాదాలతో తమ నిరసన తెలియచేశారు..




# బిసి సంక్షేమ సంఘం నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు



కరీంనగర్ లోని డిసిసి కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయడానికి వెళుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు , బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి ఎస్ ఆనంద్ , జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషలక్ష్మి , జిల్లా కన్వీనర్ మియాపురం రవీంద్ర చారి తోపాటు బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులను సీఐ సృజన్ రెడ్డి గారుముందస్తు అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ మాట్లాడుతు రేపు హుస్నాబాద్ లో నిర్వహించే సీఎం ప్రోగ్రాం అడ్డుకుంటామని వారు తెలిపారు. సీఎం కామారెడ్డి లో ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ల డిక్లరేషన్ను రేపటి సభలో ప్రసంగించాలని లేనిపక్షంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని అన్ని బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు కుల సంఘాల నాయకులు ప్రధాన రాజకీయ పార్టీ నేతలు అందరం కలిసి నిరసన వ్యక్తం చేస్తూ సభ ముట్టడి చేస్తామని వారు తెలిపారు. డిసెంబర్ 8 , 9 వ తేదీన ఢిల్లీలో జరిగే జంతర్ మంతర్ వద్ద మహాధర్నా పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి వేలాదిమంది తో తరలి వెళ్తున్నామని వారు తెలిపారు. త్వరలో బీసీల కార్యాచరణను ప్రకటిస్తామని వారు తెలిపారు.

# పట్లూర్ బి ఆర్ ఎస్ పార్టీ నుండి నామినేషన్ వేసిన సునీల్ గెలుపు పక్క



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 2 (ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి/పట్లూర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన బానోత్ సునీల్ గెలుపు పక్కా అని పట్టూరు మాజీ సర్పంచ్ దేవర దేశి ఇందిరా అశోక్ తెలిపారు గడిచిన 10 సంవత్సరాల్లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు వర్ణనాతీతమని ప్రజలు కండ్లకు హత్తుకొని స్వాగతించారని తెలిపారు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేని ప్రభుత్వం ఆశ చూపి ప్రజలను మోసం చేసిన ప్రభుత్వానికి స్థానిక ఎలక్షన్లో గులాబీ విజయభేరి అసెంబ్లీ వరకు వినిపిస్తుందని మళ్లీ స్థానిక ఎన్నికల్లో గ్రామాల్లో గులాబీ జెండారెపరెపలాడుతుందని ప్రజల గుండెల్లో ఉన్న భావాన్ని వ్యక్తపరుస్తున్నామని తెలిపారు కార్యక్రమంలో పట్లూరు మాజీ సర్పంచ్ దేవరదశి ఇందిరా అశోక్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ పట్లూరు గ్రామ అధ్యక్షులు జి అశోక్ సీనియర్ నాయకులు యువకులు వార్డ్ మెంబర్ నామినేషన్ వేసిన సభ్యులు 1 మోహిజ్ అమీనా బేగం,2 పెద్దల లక్ష్మయ్య3 సుభాష్ మల్లీశ్వరి4 బాలేష్5 పాపయ్య లక్ష్మమ్మ6 బషీర్,7 మంగలి శీను అఖిల8 రవి నాయక్ లాలుబాయ్,9 గౌస్ బాయ్,10 నర్సింలు సుశీల11 హర్షద్ భాయ్,12 జాను13 లక్ష్మణ్,14 ఏం రాజు నామినేషన్ వేసి కార్యక్రమంలోపాల్గొన్నట్టు తెలిపారు

# ఇక దేశంలోని హైవే నెట్‌వర్క్‌లో ప్రయాణం సురక్షితం

## కొత్త మొబైల్ ఆధారిత భద్రతా హెచ్చరిక వ్యవస్థను అభివృద్ధి
## నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా రిలయన్స్ జియోతో ఒప్పందం



న్యూ ఢిల్లీ డిసెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )బీదేశంలోని హైవే నెట్‌వర్క్‌లో ప్రయాణం సురక్షితంగా మార్చే లక్ష్యంతో కొత్త మొబైల్ ఆధారిత భద్రతా హెచ్చరిక వ్యవస్థను అభివృద్ధి చేయడానికి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా రిలయన్స్ జియోతో ఒప్పందం కుదుర్చుకున్నది. ఎంవోయూ ప్రకారం.. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలు, పొగమంచు, రోడ్లపైకి పశువులు, సడెన్ డైవర్షన్స్ వంటి ప్రమాదకర ప్రాంతాల సమాచారం ఇకపై నేరుగా మొబైల్‌కు పంపనున్నారు. ఈ వ్యవస్థతో కొత్తగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదు. మొత్తం వ్యవస్థ జియో ప్రస్తుత 4జీ, 5జీ టెలికాం ఫెసిలిటీపై ఆధారపడి నడుస్తుంది. ప్రయాణికులు ఎస్ఎంఎస్, వాట్సాప్, హై ప్రయారిటీ కాల్స్ ద్వారా ముందస్తు హెచ్చరికలు స్వీకరిస్తారు. దాంతో ప్రయాణికులు తమ వాహనాల వేగాన్ని తగ్గించడంతో పాటు ప్రమాదకరమైన ప్రాంతాల్లో జాగ్రత్తగా నడిపేందుకు అవకాశం ఉంటుంది.ఈ సర్వీస్‌ని క్రమంగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్, హైవేయాత్ర యాప్, నేషనల్ హైవే ఎమర్జెన్సీ నంబర్ 1033తో అనుసంధానిస్తారు. ఈ ఆటోమేటిక్ అలర్ట్ సిస్టమ్ తొలి దశ ఎంపిక చేసిన ఎన్‌హెచ్ఏఐ ప్రాంతీయ కార్యాలయాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం కానున్నది. ఈ ట్రయల్స్ ప్రమాద ప్రదేశాలను గుర్తించడంతో పాటు వారికి ఎలాంటి హెచ్చరికలు పంపాలో నిర్ణయిస్తారు. ఆ తర్వాత జాతీయ రహదారి నెట్‌వర్క్‌కు విస్తరిస్తారు. ఇప్పటికే ఉన్న అన్ని నిబంధనలు, డేటా ప్రొటెక్షన్ స్టాండర్డ్స్‌కు అనుగుణంగా ఉంటుందని హైవేస్ అథారిటీ స్పష్టం చేసింది. భవిష్యత్తులో ఇతర టెలికాం కంపెనీలు కూడా ఈ వ్యవస్థలో చేర్చనున్నారు. ఎన్‌హెచ్ఏఐ, జియో మధ్య ఈ ఎంవోయూ జాతీయ రహదారులపై ప్రయాణాన్ని సురక్షితంగా మార్చే దిశగా కీలకమైన ముందడుగని.. ఇకపై ఎలాంటి అదనపు ఏర్పాట్లు చేయాల్సిన అవసరం లేకుండానే ఆయా రోడ్లపై డ్రైవర్లు రియల్ టైమ్ ద్వారా హెచ్చరికలను అందుకోనున్నారు. దాంతో ప్రమాదాలు తగ్గుతాయని భావిస్తున్నారు

## కరీంనగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం...
## ఎన్నికల విధులు నిర్వహించే ముగ్గురికి తీవ్ర గాయాలు..., ఆసుపత్రికి తరలింపు

కరీంనగర్ జిల్లాలో రాజీవ్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎన్నికల విధులు నిర్వహించే ముగ్గురు ఉద్యోగుల తో పాటు మరో ఇద్దరు గాయపడ్డారు. తిమ్మాపూర్ మండలం ఇందిరానగర్ వద్ద రాజీవ్ రహదారిపై రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఎన్నికల విధులు నిర్వహించే బెజ్జంకి ఆర్ఐ సంతోష్, హెడ్ కానిస్టేబుల్ కనుకయ్య, టైపిస్ట్ రమేష్ లకు గాయాలయ్యాయి. మరో కారులో ఉన్న ఇద్దరు గాయపడ్డారు. గాయపడ్డ వారిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. కరీంనగర్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. అదుపుతప్పి డివైడర్ ను దాటుకొని ఎదురుగా వచ్చిన కారును ఢీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు. కారు తుక్కుతుక్కు కావడంతో కారు ఎంత వేగంగా ఉందో అర్థమవుతుందని భావిస్తున్నారు.అదే రోడ్డుపై గత రాత్రి తిమ్మాపూర్ స్టేజ్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో విద్యార్థి నాయకుడు పొన్నం శ్రీకాంత్ ప్రాణాలు కోల్పోయారు. రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టినట్లు భావిస్తున్నారు మృతుడు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ సోదరుడు. రాజీవ్ రహదారిపై నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతుండడంతో వాహనదారులు రోడ్డు పక్కన ఉన్న గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు

# త్వరలో జలప్రవేశం చేయనున్న బాలిస్టిక్ జలాంతర్గామి

## 2029 నాటికి నేవీలోకి నాలుగు రఫేల్ యుద్ధ విమానాలు: నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కే త్రిపాఠి



న్యూఢిల్లీ డిసెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )బీ: స్వదేశీ పరిజ్ఞానంతో తయారీ అయిన అణ్వాయుధ సామర్థ్యం కలిగిన బాలిస్టిక్ జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిదమన్ ను త్వరలో జలప్రవేశం చేయనున్నట్లు నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కే త్రిపాఠి తెలిపారు. ఇవాళ ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రాజెక్ట్ 75 ఇండియా కింద ఆరు అత్యాధునిక సబ్‌మెరైన్లను కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. త్వరలో కాంట్రాక్టు కుదరనున్నదన్నారు. 2029 నాటికి నేవీలోకి నాలుగు రఫేల్ యుద్ధ విమానాలు రానున్నట్లు చెప్పారు. గత ఏడాది నేవీ డే నుంచి ఇప్పటి వరకు ఓ సబ్‌మెరైన్‌తో పాటు నేవీ షిప్‌లను కమీషన్ చేసినట్లు ఆయన తెలిపారు. ఐఎన్ఎస్ ఉదయ్‌గిరిన తమకు చెందిన నేవీ డిజైన్ బ్యూరో డిజైన్ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో మాక్రన్ తీరం వద్ద పాకిస్థాన్ నేవీని ఐఎన్ఎస్ ఉదయగిరి అడ్డుకున్నట్లు చెప్పారు.

## గద్వాల ఎస్టీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్
## కలుషిత ఆహారం తినడంతో 13 మంది విద్యార్థులు అస్వస్థత



**ప్రజాబలం ప్రతినిధి:** గద్వాల డిసెంబర్ 2 : ప్రభుత్వ హాస్టళ్లలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటుచేసుకుంటున్నప్పటకీ రేవంత్ రెడ్డి సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నది. కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నా, ప్రాణాలు కోల్పోతున్నా పట్టించుకోవడం లేదు. తాజాగా గద్వాల ఎస్టీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ జరిగింది. కలుషిత ఆహారం తినడంతో 13 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో సిబ్బంది వారిని గద్వాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు.మెనూ సక్రమంగా లేదని అధికారులకు తెలియజేసిన పట్టించుకోకపోవడం వల్లే ఈ ఘటన జరిగిందని విద్యార్థులు తెలిపారు. ఉదయం ఉప్మా వండిన తర్వాత దాంట్లో పురుగులు ఉన్నాయని హాస్టల్ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లామని, దీంతో దానిని పారబోశారని చెప్పారు. అంతకుముందు దానిని తిన్న వారు అస్వస్థతకు గురయ్యారని పేర్కొన్నారు. వసతి గృహంలో మొత్తం 120 మంది విద్యార్థులు ఉన్నారు.

# గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు వెంటనే అమలు చేయాలి

## గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు పెడచెవిన పెడితే తాడో పేడో తేల్చుకుంటా.. ఎంపీ ఈటల



**మేడ్చల్ మల్కాజిగిరి డిసెంబర్ 2 ప్రజాబలం ప్రతినిధి:** గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు వెంటనే అమలు చేయాలనీ,
గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు పెడచెవిన పెడితే తాడో పేడో తేల్చుకుంటానని .. ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చేరించారు.జవహర్ నగర్ డంప్ యార్డ్ ను బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకనాడు జనాలు లేనప్పుడు డంపింగ్ యార్డ్ జవహర్ నగర్ లో ఏర్పాటు చేశారు. అప్పుడు 300 టన్నుల చెత్త వేస్తే ఇప్పుడు అది 10 వేల మెట్రిక్ టన్నులకు చేరుకుంది. దమ్మాయిగూడ జవహర్ నారపల్లి ఘట్కేసర్ వరకు ఉన్న ప్రజలు ఈ డంపింగ్ యార్డు వల్ల ఇబ్బంది పడుతున్నారన్నారు.. జనావాసాల మధ్య డంపింగ్ యార్డ్ కొనసాగడం దుర్మార్గం. బీజేపీ కొట్లాడడంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీచేస్తే.. అప్పటి ప్రభుత్వం 2017 లో నగరం నాలుగు మూలలా చెత్త డంపింగ్ యార్డులు ఏర్పాటు చేస్తామని అఫిడవిట్ దాఖలు చేసింది కానీ చేయలేదు. 2021, 22, 25 మూడుసార్లు గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చిన కూడా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుంది. చెత్త లారీలు కప్పు లేకుండా తిరగడం వల్ల ప్రజలమీద ఆ చెత్త పడుతుంది. ఇక్కడ నివసించే లక్షల మంది ప్రజలు ఇళ్లలో, ఫ్యాక్టరీలో పని చేసి బ్రతికే కడు పేద ప్రజలు. వారు కష్టపడి సంపాదించే ప్రతి పైసా హాస్పిటల్ కోసం ఖర్చు పెట్టాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేసారు. వాసనతో శ్వాసకోశ వ్యాధులు, కలుషిత నీటితో అనేక జబ్బులు వస్తున్నాయి. చివరికి పిల్లలు కూడా పుట్టడం లేదని ఇక్కడి ప్రజలు వాపోతున్నారు. ఇవేమీ పట్టించుకోకుండా.. ఈ ప్రభుత్వం పేద ప్రజల రక్తం తాగుతుందని విమర్శించారు.. ప్రజల జీవితాలతో చెలగాటమడుతుంది.నేను ఎంపీ అయ్యాక ప్రభుత్వానికి మొర పెట్టుకున్న కూడా పట్టించుకోవడం లేదు. నగరం నాలుగు మూలలా డంపింగ్ యార్డులు స్ప్రెడ్ చేయమని కోరాం అయినా వినడం లేదు.గ్రామస్థులు ఆక్సిడెంట్స్ తో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రజలు ఎవరైనా అడ్డుకుంటే డ్రైవర్లతో దాడులు చేయిస్తున్నారు. శంకర్ అనే యువకుడు మీద దాడి చేశారు. సమస్య పరిష్కారం చెయ్యకపోతే, గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు అమలు చేయకపోతే చూస్తూ బీజేపీ ఊరుకోదు అని హెచ్చరించారు. గతంలో ఇక్కడ ఎంపీ గా పనిచేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాడు, ఆయనకు ఇక్కడి ప్రజల బాధలు తెలుసు సమస్య పరిష్కరిస్తాం అనుకున్నాం అయినా పరిష్కారం కావడం లేదు. తీవ్రంగా హెచ్చరిక చేస్తున్నా..ఒకే దగ్గర చెత్త వేయవద్దు. ఇక్కడ ఉన్న గుండ్ల చెరువునుండి ఎదులాబాద్ చెరువు వరకు అన్ని చెరువులు కలుషితం అయ్యాయి. మూసీ కెమికల్ కంటే ఇది ప్రమాదకరం. భూగర్భ జలాలు కూడా విషపూరితం అయ్యాయి.ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేసారు. గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు పెడచెవిన పెడితే తాడో పేడో తేల్చుకుంటా. పార్లమెంట్ సమావేశాల తర్వాత ఇక్కడి ప్రజలతో ఉద్యమ కార్యక్రమం మొదలు పెడతాం అని ఎంపీ ఈటల రాజేందర్ ప్రకటించారు.

# ప్రజల బాగుకోరి జి.హెచ్.ఎం.సి విలీన ప్రక్రియ ఆపండి.






**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 2 డిసెంబర్ 2025**చిన్న కుటుంబం చింతలు లేని కుటుంబం అనే నానుడి ప్రకారం స్థానిక సంస్థలకు అధికారాల వికేంద్రీకరణ చేయడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని భావించి భారత దేశ మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ స్థానిక సంస్థలకు అధికార వికేంద్రీకరణ కోరకు 73 వ మరియు 74 వ రాజ్యాంగ సవరణ తీసుకు రావడం జరిగినది. ఆయన ఆత్మఘోష పడే విధముగా అట్టి రాజ్యాంగ సవరణకు విరుద్ధముగా హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు ఇరుపక్కల గల ప్రజల నుండి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టకుండా, ప్రజల మనోభావాలకు విలువలు ఇవ్వకుండా, 20 మున్సిపాలిటీలను, 7 మున్సిపల్ కార్పొరేషన్ లను మెగా సిటి పేరున విలీన ప్రక్రియ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర మంత్రి మండలి రాజ్యాంగ సవరణలను, విస్తృత సంప్రదింపులు ఏమి చేయకుండా, హైదరాబాద్ మెగా సిటి ఏకగ్రీవ తీర్మానం తీసుకు రావడం జరిగినది. వాస్తవానికి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సోనియా గాంధీలు ఎల్లప్పుడూ ప్రశ్నిస్తున్న ప్రజాస్వామ్య స్ఫూర్తికి ఇట్టి తీర్మానం కాస్త పూర్తి విరుద్ధమనీ స్థానికులు వారి అభిప్రాయాన్ని తెలియ పరచారు. గాంధీ కుటుంబ విధేయులుగా గాంధీ గాంధీ గాంధీ అని రాత్రింబవళ్ళు నామఃస్మరణ జపించే కాంగ్రెసు నాయకులు, ఇట్టి ప్రక్రియ తలపెట్టడం చాలా దురదృష్టకరం అని, అందుకు గాను సమర్థించిన మాననీయుడు మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని చెప్పకనే చెప్పినట్లు తేట తెల్ల మవుతున్నది. ప్రజల బాగోగులు కోరుతూ చేపట్ట వలసిన కార్యక్రమాలను అన్నింటిని తుంగలో త్రొక్కి, నిర్దాక్షిణ్యముగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వీలీన ప్రక్రియ చేపట్టడం ఇక్కడి స్థానికులకు ఎంతో క్షోభకు గురిచేసినది అని అనడంలో సందేహం లేదు, ఇప్పటికీ మించి పోయినది ఏమి లేదని, ప్రజా సంక్షేమ దృష్ట్యా విలీన కార్యక్రమానికి ఇప్పుడైనా స్వస్తి పలుక వలెనని ప్రజల మద్దతుతో వారి తరపున మణికొండ భారత రాష్ట్ర సమితి ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు కోరాడ మయినది.

# భార్యను హత్య చేసి భర్త ఉరి వేసుకుని ఆత్మహత్య



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 03 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** టేక్మాల్ మండలం బర్దిపూర్ గ్రామంలో, మంగళవారం 03,12, 2025,ఉదయం విషాద సంఘటన చోటుచేసుకుంది, గంగారం శ్రీశైలం(37) తన భార్య మంజుల( 34) ను హత్య చేసి, అనంతరం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు, దంపతులకు ఒక కుమారుడు ఉన్నట్టు తెలిసింది, స్థానికులు ఉదయం ఘటనను గమనించి, పోలీసులకు సమాచారం అందించారు, ఈ ఘటన వెనుక ఉన్న కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని, పోలీసులు పరిశీలిస్తున్నారు, ఈ సంఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది

# బరిలో ఇద్దరే కాంగ్రెస్ పార్టీ నుండే

## ఎవరు ఒక్కరు తగ్గిన ఆ పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం కానీ తగ్గేదే లే అంటున్న అభ్యర్థులు..



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 02 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా:గ్రామపంచాయతీ ఎన్నికల పోరు రసవత్తరంగా మారింది. ఏ పంచాయతీలో చూసిన కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరి నుండి నలుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. మంగళవారం నామినేషన్ లో రెండో దశ చివరిరోజు కావడంతో సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని పుల్కల్ మండలం పెద్దారెడ్డి పేట గ్రామపంచాయతీ పోరులో ప్రతిపక్షాలు పలు పార్టీల అభ్యర్థులు ఎవరు బరిలో లేరు,కేవలం ఇద్దరూ అభ్యర్థులు మాత్రమే నామినేషన్ పత్రాలు ఎన్నికల అధికారులకు సమర్పించారు,ఆ ఇద్దరు అభ్యర్థులు కూడా కాంగ్రెస్ పార్టీ నుండి దాఖలు చేయడం సవాల్ గా మారిందని చెప్పవచ్చు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42, శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి కోరిన కేంద్రప్రభుత్వం,న్యాయస్థానాలు,నిరాకరించాయి. %యి% ఎట్టకేలకు గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని న్యాయస్థానాలు తీర్పునివ్వడంతో పంచాయతీ పోరు మొదలైంది. దీంతో పెద్దారెడ్డి పేట గ్రామపంచాయతీ జనరల్ మహిళ అభ్యర్థికి రిజర్వ్ అయింది. దీంతో సర్పంచ్ పోటీకి కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు అభ్యర్థులు బీసీ వర్గం నుండి కుమ్మరి అనుసూజ, ఎస్సీ వర్గం నుండి గత ఐదేళ్ల క్రితం ఉప సర్పంచ్గా గెలుపొందిన అంజయ్య, సతీమణి నామినేషన్లు వేశారు. వీరికి ఎవరు పోటీలో లేకపోవడం చెప్పుకోదగ్గ విషయం.. కానీ ఇక్కడ ఎన్నికల్లో సర్పంచ్ పదవి విలువలను తెలిసే విధంగా తగ్గేదే లేదంటూ ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు.నామినేషన్లు వేశారు.ఈ సందర్భంగా కుమ్మరి అనుసూజ మాట్లాడుతూ.. ప్రజా సేవ కోసమే డిఫెన్స్ లో పనిచేసే నా భర్త పదవికి రాజీనామా చేసి ఒక సంవత్సరం పాటుగా గ్రామ ప్రజల కోసం సేవ చేయడం గ్రామంలో సంవత్సరం పాటు సర్పంచులు పదవిలో లేకపోయినా తమ వంతు సహాయంగా సేవ చేస్తూ వచ్చాం , ప్రజల్లో మాకు మంచి గుర్తింపు ఉంది అన్నారు గ్రామపంచాయతీ పోరూ%శ్రీ%లో ఇద్దరం కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్నాం ప్రజలే ఎన్నికల్లో మాకు మంచి తీర్పునిస్తారని నమ్మకం మాకు ఉందని ఆమె ఈ సందర్భంగా ఓటర్ మహాశయుల తీర్పుకు కట్టుబడి ఉంటామని, నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. సతీమణి తో పాటు ఆమె భర్త మాజీ డిఫెన్స్ ఉద్యోగి లింగం మాట్లాడారు. ప్రజాసేవ కోసం ప్రభుత్వ ఉద్యోగం సైతం వదులుకొని గత ఆరేళు ్లగా ప్రజాసేవకు అంకితమయ్యామన్నారు గత సంవత్సరం నుండి గ్రామంలో ఎన్నో పనులు చేసుకొచ్చామని ఆయన అన్నారు. ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇక్కడి స్థానం మహిళకు రిజర్వేషన్ కావడంతో నా భార్య అనసూజ పోటీలో ఉందని ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఒక్కరు మమ్మల్ని గుర్తించి మాకు ఓటు వేస్తారనే నమ్మకం గట్టిగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు,మరోవైపు గ్రామంలో ఎవరి నోటా చూసినా లింగం భార్య అనసూజ వైపు మొగ్గు చూపుతున్నట్లు గ్రామ ప్రజల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయని చెప్పుకోవచ్చు,మరి 14,వ తేదీ రోజు జరిగే ఎన్నికల ఫలితాల్లో ఎవరు ఈ పీఠం ఎక్కుతారు అనేది వేచి చూడాల్సిందే.!

# నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 2 :** రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో 3వ విడత నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామపంచాయతీలో ఈ నెల 3వ తేదీ నుండి జరగనున్న 3వ విడత నామినేషన్ ప్రక్రియ కొరకు చేసిన ఏర్పాట్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్, సి.ఐ. లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్,నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ,ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.



నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని,నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని,ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు.ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని,అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.అనంతరం కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో మద్దతు ధర ప్రకారం నగదు జమ చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో చేపట్టిన పట్టణ ఆరోగ్య కేంద్రం, అమృత్ 2.0, సమీకృత కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదనంతరం 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు.ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో చేపట్టిన ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదుల మరమ్మత్తు, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించి ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించడంతో పాటు సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను పాటించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మర్పల్లి లోమూడవరోజు నామినేష ను వేసిన

## కాంగ్రెస్ అభ్యర్థి కోట మర్పల్లి మల్లారెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధిడిసెంబర్ 2 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండల పరిధిలోని కోటమర్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మల్లారెడ్డి నామినేషన్ వేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి ,మధుకర్ రెడ్డి ,నిఖిల్ రెడ్డి ,మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంధసిరి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ

## అభ్యర్థిగా మల్లెల రామారావు నామినేషన్



**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 02 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం గంధసిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మల్లెల రామారావు నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా మల్లెల రామారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున తనకి అవకాశం ఇచ్చిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు మరియు మండల నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు రామారావు మాట్లాడుతూ నేను అనేక సేవ కార్యక్రమాలు చేశానని ప్రజలు నన్ను గౌరవించి ఓటు వేసి గెలిపించాలని కోరారు గంధసిరి గ్రామం మధిర నియోజకవర్గంలో ఒక గ్రామం మధిర నియోజకవర్గం శాసనసభ్యుడు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అనేక కార్యక్రమాలు పనులు గంధసిరి గ్రామంలో చేపట్టాడని తన విజయానికి అవి తోడ్పడతాయని తెలిపారు గంధసిరి గ్రామం నుంచి భారీ కార్యకర్తల ప్రజలతో అభిమానాలతో కమలాపురం వచ్చి నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ
## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి



**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 02 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా అవకాశం కల్పించిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తో పాటు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మరియు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు నూతి సత్యనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానికంగా మాట్లాడుతూ... డిసిసి అధ్యక్షులుగా పదవీ బాధ్యత చేపట్టే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరై ఆశీర్వదించిన డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్కకు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి , మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పిసిసి సభ్యులు అధ్యక్షులు మహ్మద్ జావేద్ కు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి కు, కార్పొరేషన్ లు చైర్మన్ లు రాయల నాగేశ్వర్ రావు నాయుడు సత్యనారాయణ శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య కు, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులకు అనుబంధ సంఘ అధ్యక్షులకు, పెద్ద ఎత్తున హాజరైన పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఖమ్మం జిల్లా అంటే కాంగ్రెస్ కంచుకోట అని స్థానిక సంస్థల ఎన్నికల్లో మరో మారు రుజువు చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పథకాలు నేడు సజీవ సాక్షాలుగా ఉన్నాయని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీ అభ్యర్థి తోనే సాధ్యం అవుతుందని అన్నారు అత్యధిక పంచాయతీలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లాను రోల్ మోడల్ గా మరోసారి నిలపాలని కోరారు

# రాజన్న ఆలయంలో గీతా జయంతి మహోత్సవాలు పూర్ణాహుతితో ఘనంగా ముగింపు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో తేదీ: 30/11/2025(ఆదివారం) మార్గశిర శుద్ధ దశమి నుండి 02/12/2025(మంగళవారం) వరకు మూడు రోజులపాటు నిర్వహించిన శ్రీ గీతా జయంతి మహోత్సవాలు భక్తుల భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగినాయి.

మహోత్సవాల లో భాగంగా ప్రతిరోజు ఉదయం 7:30 నిమిషాలకు నాగిరెడ్డి మంటపంలో మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, అర్చనలు, గీతా హోమం స్వామివారికి ఏకాంతంగా నిర్వహించారు. అలాగే స్వామి వారి అనుబంధా ఆలయాలలో కూడా శాస్త్రోక్త పద్ధతిలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించబడ్డాయి.

మహోత్సవాల ముగింపు రోజైన 02/12/2025(మంగళవారం) ఉదయం 11:15 గంటలకు పూర్ణాహుతి, తర్వాత కళ శోద్వాసన కార్యక్రమాలను అర్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించి గీతా జయంతి మహోత్సవాలకు ఘనంగా ముగింపు పలికారు.

ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ ఈవో ఎల్. రమాదేవి, రికార్డ్ అసిస్టెంట్ తమిళ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రెండవ బైపాస్ రోడ్డులో ఆటో ద్విచక్ర వాహనం డీ. ఒకరికి తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** మంగళవారం రోజున వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డు ధోబి ఘాట్ వద్ద ఆటో, ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. స్థానికులు వెంటనే స్పందించి అతన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇదే ప్రాంతంలో కొద్ది రోజుల క్రితం బైక్ అదుపు తప్పి మురుగు కాల్వలో పడి ఒక యువకుడు మరణించిన సంఘటన జరిగింది. వేములవాడ పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. ఈ ప్రమాదానికి అతివేగం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం ప్రధాన కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# హోటళ్లు, లాడ్జీలకు బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి కీలక ఆదేశాలు: భద్రతా నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు..




**కూకట్పల్లి (ప్రజాబలం) డిసెంబర్ 02:**ప్రజా భద్రతను పెంపొందించడం, చట్టపరమైన నిబంధనలను పటిష్టంగా అమలు చేయడం లక్ష్యంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ఒక కీలక సమావేశం నిర్వహించారు. బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బాలానగర్ డివిజన్‌లోని హోటళ్లు, లాడ్జిల యజమానులు, నిర్వాహకులు, ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు, చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిరోధించడానికి హోటల్ యాజమాన్యాలు, స్థానిక పోలీసుల మధ్య సమన్వయం తప్పనిసరి అని ఏసీపీ నరేష్ రెడ్డి నొక్కి చెప్పారు.

అనంతరం ఏసీపీ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు అతిథుల వివరాలు (విసిటర్, గెస్ట్ రిజిస్టర్) పక్కాగా నమోదు చేసి, వాటిని రోజువారీగా స్థానిక పోలీసులకు సమర్పించాలి. అతిథుల నుంచి చెల్లుబాటు అయ్యే గుర్తింపు ధ్రువీకరణ పత్రాలను సేకరించాలిని. తగినంత బ్యాకప్‌తో కూడిన పటిష్టమైన సీసీటీవీ కెమెరాల వ్యవస్థను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. మైనర్లకు రూమ్ కేటాయించటం పై కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

హోటల్ ప్రాంగణంలో ఏవైనా పెద్ద కార్యక్రమాలు, సమావేశాలు లేదా శిక్షణా తరగతులు నిర్వహించాలంటే పోలీసులకు ముందస్తు సమాచారం ఇచ్చి తగిన అనుమతి తీసుకోవాలన్నారు. పటిష్టమైన సెక్యూరిటీ స్కానర్లు, శిక్షణ పొందిన సెక్యూరిటీ గార్డుల వ్యవస్థతో కూడిన తగినంత భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. హోటళ్లు, లాడ్జిల ప్రాంగణంలో వ్యభిచారం లేదా మాదకద్రవ్యాల అక్రమ రవాణాతో సహా ఎటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని ఏసీపీ నరేష్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. ప్రజా భద్రతకు ముప్పు కలిగించే ఏదైనా నిర్లక్ష్యం లేదా ఉల్లంఘన జరిగినట్లయితే, సంబంధిత యాజమాన్యంపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము. అన్ని సంస్థలు చట్టానికి అనుగుణంగా, బాధ్యతాయుతంగా పనిచేయాలి," అని ఏసీపీ స్పష్టం చేశారు. ఈ సమావేశం ద్వారా అన్ని సంస్థలు చట్టపరమైన నిబంధనలు, భద్రతా ప్రోటోకాల్‌లను కచ్చితంగా పాటించాలని, తద్వారా డివిజన్ పరిధిలో సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందించాలని బాలానగర్ పోలీసులు కోరుతున్నారు.

# రాజన్న ఆలయ ప్రాంగణంలో తప్పిపోయిన బాలికను సురక్షితంగా అప్పగించిన బ్లూ కోట్ సిబ్బంది.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సోమవారం రోజున దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి కుటుంబ సమేతంగా వచ్చిన ఉప్పుగల్లు గ్రామం జఫర్గడ్ మండలం జనగామ జిల్లాకు చెందిన కుటుంబం రాజన్న దర్శన నిమిత్తం వేములవాడకు రావడం జరిగింది. అయితే దర్శనం అనంతరం వారి 10 సంవత్సరాల కూతురు స్నేహిత తప్పిపోయింది. కుటుంబ సభ్యులు రాజన్న ఆలయ పరిసర ప్రాంతాలలో పాప కోసం వెతికిన దొరకకపోవడంతో వెంటనే వేములవాడ పోలీసులకు పాప తప్పిపోయిన విషయం తెలియజేయడంతో వెంటనే స్పందించిన వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ బ్లూ కోట్ సిబ్బందికి సమాచారం చేరవేసి పాప ఆచూకీ కనుగొనవలసిందిగా సిబ్బందిని ఆదేశించడం జరిగింది. వెంటనే బ్లూ కోట్ సిబ్బంది రంగంలోకి దిగి పాపను వేములవాడ పట్టణంలోని సినిమా రోడ్డులో గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. ఈ క్రమంలో పాపను అప్పగించిన వేములవాడ పోలీస్ లకు పాప తల్లిదండ్రులు , బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పాపను గుర్తించడంలో తీవ్రంగా శ్రమించిన బ్లూ కోట్ సిబ్బందిని వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ అభినందించాడు.

# ప్లాస్టిక్ వినియోగం మానేద్దాం లోటస్ పాండ్ విద్యార్థుల సందేశం




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి డిసెంబర్ 2**పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే ఉద్దేశంతో జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాల విద్యార్థులు మంగళవారం ఒక ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. "ప్లాస్టిక్ వాడకాన్ని మానేద్దాం %-% పర్యావరణాన్ని కాపాడుకుందాం" అనే నినాదాలతో ఈ ర్యాలీ స్థానిక ప్రజల దృష్టిని ఆకర్షించింది.. విద్యార్థులు స్వచ్ఛ పర్యావరణం కోసం ప్లాస్టిక్ బ్యాగ్‌లకు బదులుగా పర్యావరణ హితమైన జూట్ బ్యాగులు, కాగిత సంచులు వాడాలని కోరుకున్నారు. ప్లాస్టిక్ వల్ల నేల, నీరు, వాయువులు కలుషితమవుతున్నాయి, జీవవైవిధ్యం నాశనమవుతోందని వారు పోస్టర్లు, ప్లకార్డుల ద్వారా సందేశాన్ని అందించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ.. పినాకిల్ ప్లస్ అకాడమిక్ విద్యా బోధనలో భాగంగా చిన్న వయస్సులోనే విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించడం అత్యంత అవసరమని, ఈ కార్యక్రమం ద్వారా పట్టణంలో మంచి సందేశం వెళ్లిందని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం ద్వారా జరిగే అనర్థాలు విద్యార్థులకు తెలుస్తాయని వారి కుటుంబంలో కూడా ప్లాస్టిక్ వాడటం వల్ల వచ్చే నష్టాలను కుటుంబం లో తెలియజేస్తూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పినాకిల్ ప్లేస్ అకాడమీకి ఇంచార్జ్ పుల్లూరి రాజ్యలక్ష్మి, అజర్ పాషా, టి పి టి ఎల్ ఏ అధ్యక్షుడు రహమాన్ ఖాన్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల పర్వం ,లక్ష్మీ సాగర్ తండా సర్పంచ్ ఉప సర్పంచ్ ఏకగ్రీవం





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 02 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల పరిధిలోని 19 గ్రామ పంచాయతీలకు గాను ఈరోజు పోటాపోటీగా నామినేషన్లు వేయడం జరిగింది,ఇందులో ఒక గ్రామ పంచాయతీ, లక్ష్మీసాగర్ లక్ష్మి తాండ, సర్పంచ్ అభ్యర్థి, ఉపసర్పంచ్ అభ్యర్థి, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, మిగతా 18 గ్రామపంచాయతీలలో అభ్యర్థులు పోటా పోటీగా అభ్యర్థులు నామినేషన్లు వేశారు, పుల్కల్ మండల పరిధిలోని ఎస్,ఇటిక్యాల, గ్రామపంచాయతీ నుండి, కాంగ్రెస్ పార్టీ తరపున, కలాలి స్వప్న సురేందర్ గౌడ్, ఈరోజు నామినేషన్ వేయడం జరిగింది, ఈయన గ్రామ ప్రజల అభిమానాన్ని పొందిన వ్యక్తి, గ్రామంలోని ఎవరికి ఏ ఆపద వచ్చినా, నేనున్నానంటూ, ఆయన వద్దకు ఏ సమస్య తీసుకు వెళ్లినా, వెంటనే స్పందించి ఆ యొక్క సమస్యను పరిష్కరించేందుకు అన్ని తానై ముందుకు నడిపించి సమస్య పరిష్కరించే వ్యక్తి, ఇలాంటి వ్యక్తిని బీసీ మహిళ, రిజర్వేషన్ రావడంతో, వీరిని ఎలాగైనా గెలిపించుకోవాలని గ్రామ ప్రజలు పట్టుబట్టి కాంగ్రెస్ పార్టీ తరపున నీకు అండగా మేమున్నామంటూ ఈయనకు మద్దతుగా గ్రామ పెద్దలు,ప్రజలు,యువకులు, ఈయనకు అండగా నిలిచారు, అంతేకాకుండా కలాలి స్వప్న సురేందర్ గౌడ్ కు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,అండదండలు ఆశీస్సులు ఈయనకు ఉన్నాయి,

# వేములవాడ బద్ది పోచమ్మ ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** ప్రముఖ శైవ క్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి అనుబంధ దేవాలయమైన శ్రీ బద్దిపోచమ్మ అమ్మవారికి మంగళవారం రోజున భక్తుల రద్దీ పెరిగింది. సోమవారం రోజున భక్తులు సుదూర ప్రాంతాల నుండి వేములవాడ రాజన్నను , భీమేశ్వరాలయంలో దర్శనాలు చేసుకొని, తమ తమ మొక్కులు చెల్లించుకున్న భక్తులు, మంగళవారం రోజున బద్దిపోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నది. భక్తులు బోనాలు సమర్పించి, పట్నాలు, కల్లు శాఖ, బెల్లం శాఖ వంటి వి అమ్మవారికి సమర్పించి తమ తమ మొక్కులు సమర్పించుకున్నారు. బద్దిపోచమాలయంలో తమ బోనాలను సమర్పించడానికి భక్తులకు సుమారుగా రెండు గంటల సమయం పట్టింది.బద్ది పోచమ్మ ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు ఆలయ ఈవో రమాదేవి స్వయంగా బద్ది పోచమ్మ ఆలయాన్ని సందర్శించి భక్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన ప్రదేశాలను పరిశీలించి, భక్తులకు ఎలాంటి అంతరాయం లేకుండాతగినఏర్పాట్లుచేయాలని సిబ్బందికి తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జి. అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు వెంకటప్రసాద్, ఎస్పీఎఫ్ సిబ్బంది మరియు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# గంధసిరి గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా వాచేపల్లి లక్ష్మారెడ్డి నామినేషన్

## గంధసిరి సర్పంచ్ గా వాచేపల్లి లక్ష్మారెడ్డి గెలుపు లాంచనమే



**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 02 (ప్రజాబలం) ఖమ్మం జిల్లా** మధిర నియోజకవర్గంలో గంధ సిరి గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా వాచేపల్లి లక్ష్మారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు లక్ష్మారెడ్డి గతంలో ప్రజా ప్రతినిధిగా ఏకపక్షంగా విజయం సాధించారు గత రాజకీయ జీవితంలో ఆధ్యాత్మిక ఉత్సవాలలో ప్రజా సేవలో ముందున్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఆపద వచ్చిన ఆదుకునే మనస్తత్వం కలవారు దీంతో గంధసిరి గ్రామపంచాయతీలో లక్ష్మారెడ్డి అంటే ఒక బ్రాండ్ గా పేరు ఉన్నది గత కొంతకాలంగా రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చలేని నేత గా పేరు తెచ్చుకున్నారు అధికార పార్టీ ఏలాంటి ప్రలోభాలు పెట్టిన తను నమ్ముకున్న పార్టీ కోసం తనపై నమ్మకం ఉంచిన ప్రజల కోసం పనిచేశారు గంధసిరి లో ప్రత్యర్థి పార్టీలకు పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా కరువైనారు వాచేపల్లి లక్ష్మారెడ్డి పేరు సర్పంచ్ అభ్యర్థిగా ఖరారు కాగానే గెలుపు ఏకపక్షం గా ఉంటుందన్న టాక్ సైతం గ్రామంలో వచ్చేసింది గంధ సిరి లో సర్పంచ్ గా వాచేపల్లి లక్ష్మారెడ్డి గెలుపు నల్లేరు పై నడకేనని రాజకీయ నాయకులు రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు



# పట్లూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,పరు శురాం , గెలుపు పక్క



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 2 (ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మరుపల్లి/పట్లూర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పరుశురాం భారీ మెజార్టీతో గెలుపు పక్క అని మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ మాజీఎంపీటీసీ సురేష్ మహేష్ రాజు రాకేష్ తెలిపారు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలే అభివృద్ధికి నాంది అని కాంగ్రెస్ అంటేనే విజయానికి సంకేతమని తెలిపారు కాంగ్రెస్ పార్టీ అంటే బడుగు బలహీన వర్గాల సంక్షేమమని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ధర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ తెలిపారు నామినేషన్ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెద్దలు మహిళలు యువకులు భారీ ఎత్తున పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశామని తెలిపారు

# కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలే గెలుపుకువిజయం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధిడిసెంబర్ 2 (ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా:మర్పల్లి మండల పరిధిలోని కోటమర్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మల్లారెడ్డి నామినేషన్ వేయడం జరిగిందని ఆయన తెలిపారు. యావత్ తెలంగాణలో ఈనాడు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు గెలుపుకు కారణమని బ్లాక్ 2 అధ్యక్షులు కృష్ణారెడ్డి తెలిపారు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని తెలిపారుఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి ,మధుకర్ రెడ్డి ,నిఖిల్ రెడ్డి ,మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# కోటమర్పల్లి గ్రామంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం. గున్నాల శ్రీనివాస్ రెడ్డి.



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధిడిసెంబర్ 2(ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా:మర్పల్లి /కోటమర్పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న గున్నల శ్రీనివాస్ రెడ్డి నామినేషన్ వెయ్యడం జరిగింది ఆయన తెలిపారు బి ఆర్ ఎస్ పార్టీలో అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా తన వంతు కృషి చేస్తూ అందరి ఆధార అభిమానంతో మరలప్రజలకు సేవ చేసే అదృష్టం కల్పిస్తామని అన్ని వర్గాల ప్రజలు మమేకమై గులాబీ జెండా విజయభేరి నినాదం పక్కా అని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ సొసైటీ మాజీ చైర్మన్ రఘుపతి రెడ్డి మాజీ సర్పంచ్ రాచన్న ,ప్రతాప్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ తైసిన్, రమేష్ గౌడ్ ,జైహింద్ రెడ్డి రాహుల్ ,సురేందర్ ,జిలాని నాయకులు,యువజన సంఘల నాయకులు, ముఖ్య కార్యకర్తలు, , తదితరులు పాల్గొన్నారు

# ప్రోటోకాల్ విషయంపై ఎమ్మెల్యే గరం గరం..

తిరుపతి నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీ పల్లి కొండేశ్వర స్వామి దేవస్థానంలో ప్రోటోకాల్ ఎందుకు పాటించడం లేదని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆలయ ఈవో లతను ప్రశ్నించారు. నామినేటెడ్ పదవులు తాత్కాలికం... ఎమ్మెల్యేకు ప్రోటోకాల్ ఇవ్వాల్సిందే... ఆదిమూలం కావచ్చు... లేదా ఇంకెవరైనా ఎమ్మెల్యే కావచ్చు... భారత రాజ్యాంగం మేరకు ఎమ్మెల్యే కు ప్రోటోకాల్ ఇవ్వాల్సిందేనని అన్నారు. స్వామివారికి పట్టు వస్త్రాలు ఎవరు బడితే వారు ఎలా ఇస్తారు..?? మీరేం చేస్తున్నారు అంటూ ఈఓ ను ప్రశ్నించారు.. అంతా ఆ శివుడే చూసుకుంటాడు... మీకు మొట్టికాయలు తప్పవు ఆ శివుడి దగ్గర అంటూ కూడా ఎమ్మెల్యే తనదైన శైలిలో ఈవోను సున్నితంగా మందలించారు అధికారుల దగ్గరే తేల్చుకుంటానని ఈరోజు కలెక్టర్ ఆఫీసులో కంప్లీట్ కూడా చేశారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com